www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -107 శనివారం 1ఆగస్టు 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# టేకాఫ్‌కు రెడీ..



## నేడు భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించనున్న ప్రధాని మోదీ

మోదీ జీ మీ కోసం ఎదురుచూస్తున్నాం: సీఎం చంద్రబాబు

భారీ భద్రత.. 7,000 మంది పోలీసుల మోహరింపు


ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖద్వారంగా ఈ విమానాశ్రయం

హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**భోగాపురం, జూలై 31 (ప్రజా వినికిడి):**

"ఉత్తరాంధ్ర టేకాఫ్‌కు సిద్ధమైంది... మోదీ జీ, మీ రాక కోసం ఎదురుచూస్తున్నాం" అంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నానికి ఇప్పుడు రెక్కలొచ్చాయని, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఈ ప్రాంత అభివృద్ధికి ముఖద్వారంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రధాని మోదీ పర్యటనపై ఫేస్ బుక్ వేదికగా చంద్రబాబు ఈ విధంగా స్పందించారు.విజయనగరం జిల్లా భోగాపురం మండలంలో నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (ఆగస్టు 1) లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఉత్తరాంధ్రకు మౌలిక వసతుల కల్పనలో ఇదొక కీలక ముందడుగు అని ప్రధాని మోదీ అభివర్ణించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు.ప్రధాని పర్యటన సందర్భంగా విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సుమారు 7,000 మంది పోలీసు సిబ్బందిని భద్రతా విధుల్లో మోహరించారు. ప్రారంభోత్సవానికి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నియంత్రణ, ఇతర సౌకర్యాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ విమానాశ్రయం రాకతో ఉత్తరాంధ్రకు పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షితమవుతాయని కూటమి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.


2లో


2లో

## కొత్తగా రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులు

ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్లు

పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు

కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్వినీ వైష్ణవ్

## విద్య, పెట్టుబడులే ప్రధాన అజెండా

ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా సహాయ మంత్రి జూలియన్ హిల్

గన్నవరం ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం పలికిన మంత్రులు లోకేశ్, టీజీ భరత్


2లో.

## ఉద్యమ శిఖరం ఇకలేరు



బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది కన్నుమూత

చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి -అభిమాన నాయకుడు మరణంతో విషాదం

**వరంగల్, జూలై 31(ప్రజా వినికిడి):**
తెలంగాణ ఉద్యమ కెరటం, కేసీఆర్ ప్రధాన అనుచరుడు, నర్సంపేట రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన రైతు బాంధవుడు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర సాధనలో తనదైన ముద్ర వేసి అందరి మన్ననలు పొందిన ఉద్యమ నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇకలేరు. ఈ వార్తను నర్సంపేట ప్రజలే కాదు,మిగతా 2లో...




## కారుణ్య నియామకాలకు పెళ్లైన కుమార్తెలు అర్హులే

వివాహితులైన కుమార్తెలకు ఉద్యోగ హక్కు: కారుణ్య నియామకంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

విడాకులు తీసుకున్న వారికే అర్హత అనే నిబంధన రాజ్యాంగ విరుద్ధమని తీర్పు

కుమారులు, కుమార్తెల మధ్య వివక్ష చూపరాదని తేల్చిచెప్పిన ధర్మాసనం

పిటిషనర్ అభ్యర్థనను 8 వారాల్లోగా పరిశీలించాలని బీహార్ ప్రభుత్వానికి ఆదేశం


2లో.

## విదేశీ ఉద్యోగార్థుల బాధ్యత టామ్‌కాందే

పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకు అన్నీ చూసుకోవాలి

స్కిల్ యూనివర్సిటీల్లో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలి

ఏటీసీల్లో అప్‌గ్రేడ్ సిలబస్‌తో ఆధునిక కోర్సులకు ప్రాధాన్యం

అవసరమైన చోట్ల నర్సింగ్ కళాశాలల ఏర్పాటు

'శక్తి' శాఖ సమీక్షలో సీఎం ఏ రేవంత్ రెడ్డి


**హైదరాబాద్, జూలై 31(ప్రజా వినికిడి):**
వస్తే వీసా గడువు పొడిగింపు కోసం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ మార్పుతో పరిశోధన ఆధారిత, ఎక్కువ కాలం కొనసాగే డిగ్రీలు చదివే విద్యార్థులకు అనిశ్చితి ఏర్పడుతుందని నిపుణులు చెప్తున్నారు. అలాగే పట్టభద్రులైన తర్వాత కొంతకాలం అమెరికాలో ఉద్యోగ అనుభవం పొందే అవకాశాలు కూడా పరిమితమయ్యే ప్రమాదం ఉంది.విదేశీ విద్యార్థుల వాటా ఐదు శాతం అమెరికాలో



## తెలంగాణలో మరోమారు సర్ గడువు పొడిగింపు

మరో వారం రోజులు పొడిస్తూ ఇసి ఆదేశాలు

ఆగస్ట్ 10 వరకు పొడగించినట్లు వెల్లడి



**హైదరాబాద్, జూలై 31 (ప్రజా వినికిడి):**
కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని మరోమారు పొడిగించింది. ఆగస్టు 10 వ తేదీ వరకు ఓటర్లు తమ వివరాలను బీఎల్‌వో లకు అందజేయాలని స్పష్టం చేసింది. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆగస్టు 17న డ్రాఫ్ట్ పబ్లికేషన్‌ను విడుదల చేస్తామని సెప్టెంబర్మిగతా 2లో...

## ప్రపంచ స్థాయి పెట్టుబడి కేంద్రంగా హైదరాబాద్

దేశ జీడీపీలో తెలంగాణ వాటాను పదిశాతం పెంచడమే లక్ష్యం

పెట్టుబడులకు తెలంగాణ అనుకూలమైన ప్రదేశం

సిఐఐ ప్రతినిధుల భేటీలో సీఎం రేవంత్ రెడ్డి


2లో.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## తెలంగాణలో మరోమారు సర్ గడువు పొడిగింపు

మొదటిపేజీ తరువాయి

16వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామని వివరించింది. ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు క్లెయిములను అభ్యంతరాలను పరిష్కరిస్తామని , అక్టోబర్19న ఫైనల్ పబ్లికేషన్‌ను విడుదల చేస్తామని వెల్లడించింది. ఈ మేరకు తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ గడువును మరోసారి పొడిగించారు. ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించే గడువును ఆగస్టు 10 వరకు పొడిగించారు. ఆగస్టు 3న ముగియాల్సిన గడువును 10వ తేదీ వరకు పొడిగిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. తొలుత

ఈ గడువు జులై 24 వరకే ఉండగా ఆగస్టు 3కు పొడిగించారు. తాజాగా ఆ తేదీని ఆగస్టు 10కి మార్పు చేశారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 77.12 శాతం ఎన్యూమరేషన్ పూర్తయిందని ఈసీఐ తెలిపింది. హైదరాబాద్ జిల్లాలో 56.31 శాతం, రంగారెడ్డిలో 63.43, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 61.37 శాతం పూర్తయినట్లు పేర్కొంది. ఇదిలావుంటే కేంద్ర ఎన్నికల సంఘం సెక్రటరీ నవీన్ కుమార్ తెలంగాణలో పర్యటించారు. సర్ పక్రియను సమీక్షించేందుకు ఆయన రాష్ట్రానికి వచ్చారు. అంతకుముందు ఆయనకు తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి, అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వాసం వెంకటేశ్వర రెడ్డి స్వాగతం పలికారు. నవీన్ కుమార్ సుదర్శన్‌రెడ్డితో రాష్ట్రంలో జరుగుతున్న 'సర్' పక్రియ పురోగతిపై చర్చించారు. అనంతరం జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎలక్షన్ ఆఫీసుకు వెళ్లి అధికారులతో మాట్లాడారు.

## విద్య, పెట్టుబడులేప్రధాన అజెండా

### ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా సహాయ మంత్రి జూలియన్ హిల్

### గన్నవరం ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం పలికిన మంత్రులు లోకేశ్, టీజీ భరత్

**అమరావతి జూలై 31 (ప్రజా వినికిడి):**
ఆంధ్రప్రదేశ్, ఆస్ట్రేలియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే దిశగా కీలక అడుగు పడింది. ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్య, పౌరసత్వ వ్యవహారాల సహాయ మంత్రి జూలియన్ హిల్ శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటనకు విచ్చేశారు. గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఘన స్వాగతం లభించింది.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ కలిసి జూలియన్ హిల్‌కు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ పర్యటన వివరాలను మంత్రి లోకేశ్ తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. ఆస్ట్రేలియా మంత్రితో జరగనున్న చర్చలు ఫలవంతం అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అంతర్జాతీయ విద్య, నైపుణ్యాలు, ఆవిష్కరణలు, పెట్టుబడుల వంటి కీలక రంగాల్లో ఇరుపక్షాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత పటిష్ఠం చేసుకోవడంపై ఈ పర్యటనలో ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు లోకేశ్ తెలిపారు. ఈ పర్యటన ద్వారా ఏపీ, ఆస్ట్రేలియా మధ్య సహకారం కొత్త పుంతలు తొక్కుతుందని అధికారులు భావిస్తున్నారు.

## కారుణ్య నియామకాలకు పెళ్లైన కుమార్తెలు అర్హులే

**ఢిల్లీ జూలై 31(ప్రజా వినికిడి):**
కారుణ్య నియామకాలకు సంబంధించి సుప్రీంకోర్టు అత్యంత కీలకమైన తీర్పును వెలువరించింది. వివాహిత అనే కారణంతో కుమార్తెకు కారుణ్య నియామకాన్ని నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం శుక్రవారం స్పష్టం చేసింది. కేవలం విడాకులు తీసుకున్న లేదా భర్త నుంచి విడిపోయిన కుమార్తెలకు మాత్రమే ఈ అవకాశం కల్పించే ప్రభుత్వ నిబంధనలు చెల్లవని తేల్చిచెప్పింది. ఇటువంటి వర్గీకరణ రాజ్యాంగంలోని అధికరణ 14 ప్రకారం కల్పించిన సమానత్వ హక్కుకు పూర్తి విరుద్ధమని న్యాయస్థానం పేర్కొంది.బీహార్ ప్రభుత్వానికి చెందిన 2014 నాటి విధానాన్ని సవాలు చేస్తూ సయారా ఖాతూన్, ఆమె కుమార్తె దాఖలు చేసిన అప్పీల్‌పై జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ప్రసన్న బి. వరాలేతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. తండ్రి మరణానంతరం ఉద్యోగం కోసం కుమార్తె చేసుకున్న దరఖాస్తును తొలుత బీహార్ ప్రభుత్వం, అనంతరం పాట్నా హైకోర్టు తిరస్కరించడంతో బాధిత కుటుంబం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. "కుమారులు, కుమార్తెల మధ్య ఎలాంటి వివక్ష చూపినా అది రాజ్యాంగబద్ధం కాదు. వివాహం తర్వాత కుమార్తెకు పుట్టింటితో బంధం తెగిపోతుందని, ఆమె కేవలం భర్తపైనే ఆధారపడి జీవిస్తుందని భావించడం తగదు" అని అభిప్రాయపడింది. కేవలం సాంకేతిక కారణాలను సాకుగా చూపి దరఖాస్తులను తిరస్కరించడం సరికాదని స్పష్టం చేసింది. మృతుడి సోదరుడు తొలుత అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ, అనంతరం నిరభ్యంతర పత్రం సమర్పించిన విషయాన్ని కోర్టు పరిగణనలోకి తీసుకుంది.పాట్నా హైకోర్టు ఉత్తర్వులను, బీహార్ ప్రభుత్వ నిర్ణయాన్ని కొట్టివేసిన సుప్రీంకోర్టు పిటిషనర్ అభ్యర్థనను ఎనిమిది వారాల్లోగా మెరిట్ ప్రాతిపదికన పునఃపరిశీలించాలని అధికారులను ఆదేశించింది. కారుణ్య నియామకాలకు కుటుంబ ఆర్థిక స్థితిగతులు, అవసరాలే ప్రామాణికం కావాలని, వివాహ స్థితి కాదని ఈ తీర్పు ద్వారా సర్వోన్నత న్యాయస్థానం పునరుద్ఘాటించింది.

## కొత్తగా రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులు




**న్యూఢిల్లీ జూలై 31(ప్రజా వినికిడి):**:ంద్ర కేబినెట్ నేడు రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ వివరాలను మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. మొత్తం 4,50,988 కోట్ల రూపాయల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు. ఇప్పటికే తలసరి సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో భారత్ మొదటి స్థానంలో ఉందని మంత్రి అన్నారు. ఈ పథకం కింద డ్యామ్‌లు, సరస్సులపై ఫ్లోటింగ్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి 5000 మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశిరచుకున్నామని అన్నారు. రాబోయే ఐదేళ్లల్లో ఎ÷-లోటింగ్ సోలార్ ప్యానెల్ విద్యుత్ ఉత్పత్తిని 7 రెట్లు పెంచుతామని చెప్పారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు కేటాయించి నట్టు మంత్రి తెలిపారు. 2026-2030 మధ్య కాలానికి ఈ మొత్తాన్ని కేటాయించినట్టు తెలిపారు. ఇక సముద్ర మంథన్ పథకానికి 84,084 కోట్ల రూపాయలను కేంద్రం కేటాయించింది. 2030-31 వరకూ ఈ మొత్తాన్ని వినియోగించనున్నారు. సముద్రం అడుగున దాగున్న ముడిచమురు, సహజవాయువు వనరుల గుర్తింపు కోసం కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఖేలో ఇండియా పథకానికి సంబంధించి కేంద్రం రాబోయే ఐదేళ్ల కాలానికి రూ.29,054 కోట్లు కేటాయించిందని కూడా మంత్రి తెలిపారు. యూనీ డైరెక్షనల్ ట్విన్ ట్యూబ్ టన్నుల్స్ నిర్మాణానికి 9,779 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు.

# టేకాఫ్‌కు రెడీ ..

**భోగాపురర, జూలై 31(ప్రజా వినికిడి):**
భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభంతో ఉత్తరాంధ్ర భవిష్యత్తు, ముఖచిత్రం పూర్తిగా మారిపోనుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. అల్లూరి సీతారామరాజు భోగాపురం విమానాశ్రయం వద్ద మీడియాతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఒక గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి, ఉపాధి, రవాణా, పర్యాటకం, సాంస్కృతిక అభివృద్ధికి దోహదపడే అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మూడు లక్షలకు పైగా ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

## మహిళల అద్భుతం..

### థింసా నృత్యంతో గిన్నిస్ బుక్ రికార్డు





ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా భోగాపురంలో గిరిజన విద్యార్థినులు, మహిళలు చారిత్రాత్మక ఘనత సాధించారు. సుమారు 13,000 మంది ఏకకాలంలో సంప్రదాయ థింసా నృత్యం చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డును నెలకొల్పారు. భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ ప్రాంగణం ఈ అద్భుత ప్రదర్శనకు వేదికగా నిలిచింది. రేపు ప్రధాని నరేంద్ర మోదీ భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న సంగతి తెలిసిందే. ఆయనకు 13 వేల మందితో థింసా నృత్యం ప్రదర్శించడం ద్వారా స్వాగతం పలకనున్నారు. అందుకు సన్నాహకంగా ఇవాళ థింసా నృత్య ప్రదర్శన రిహార్సల్ చేపట్టారు.

మన్యం ప్రాంత గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ సంకీర్ణ ప్రభుత్వం ఈ భారీ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో వివిధ ఐటీడీఏ పాఠశాలలకు చెందిన గిరిజన విద్యార్థినులు, మహిళలు పాల్గొన్నారు. వారంతా సంప్రదాయబద్ధంగా గులాబీ రంగు, ఆకుపచ్చ అంచు చీరలను ధరించి, ఎంతో లయబద్ధంగా థింసా నృత్యం చేసి ఆకట్టుకున్నారు.

ఈ మహా ప్రదర్శనను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారులు అక్కడే ఉండి పర్యవేక్షించారు. నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ప్రదర్శన జరిగిందని నిర్ధారించుకున్న తర్వాత, దీనిని అధికారికంగా ప్రపంచ రికార్డుగా ప్రకటించారు. ప్రభుత్వ పక్షాన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గిన్నిస్ రికార్డు సర్టిఫికెట్‌ను అందుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి కూడా గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రోజుల తరబడి కఠోర సాధన చేసి ఈ రికార్డును సాధించిన మహిళలు, వారికి శిక్షణ ఇచ్చిన సిబ్బంది, అధికారులను మంత్రి అభినందించారు. గిరిజన కళారూపాలను ప్రపంచ వేదికపైకి తీసుకెళ్లేందుకు చేసిన ఈ ప్రయత్నాన్ని ఆమె ప్రశంసించారు.

# ఉద్యమ శిఖరం ఇకలేరు

మొదటిపేజీ తరువాయి

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు సైతం జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ నెల 26న తీవ్రమైన గుండెపోటు రావడంతో వెంటనే హనుమకొండలోని రోహిణి ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్, మరో మాజీ మంత్రి హరీశ్ రావు దగ్గరుండి హైదరాబాద్‌కు తరలించారు. గత ఐదు రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున ఉదయం 12 గంటల 51 నిమిషాలకు కన్నుమూశారు. తమ అభిమాన నాయకుడు, ఉద్యమ సారథి పెద్ది సుదర్శన్ రెడ్డి ఇకలేరనే విషయాన్ని నర్సంపేటతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు నమ్మలేకపోతున్నారు. పెద్ది అకాల మరణం వరంగల్ జిల్లాలో విషాదాన్ని నింపింది. ఆయన మృతికి ఉమ్మడి వరంగల్‌తో పాటు యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా తమ నివాళులు అర్పిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి మండలం నుంచి జడ్పీటీసీగా గెలుపొందిన పెద్ది సుదర్శన్ రెడ్డి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) టీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత కాంగ్రెస్‌కు రాజీనామా చేసి టీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ నేత కేసీఆర్ వెంటే నడిచారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన నాయకుల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెద్ది సుదర్శన్ రెడ్డి మొదటి వరుసలో నిలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ సాధన కోసం ప్రపంచ స్థాయిలో రికార్డు సృష్టించిన భారీ బహిరంగ సభను వరంగల్‌లోని ప్రకాశ్‌రెడ్డిపేటలో పెద్ది సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ప్రధాన సభల బాధ్యతలను ఉద్యమ నేత కేసీఆర్ పెద్ది సుదర్శన్ రెడ్డికే అప్పగించేవారు. ఏల్కతుర్తిలో జరిగిన టీఆర్ఎస్ భారీ సభ కూడా ఆయన నిర్వహణలోనే జరిగింది.అధికారంలో ఉన్నామా లేదా అనేది కాదు? ప్రజలకు ఏమి చేశామనేదే ముఖ్యం అనే భావనతో పనిచేసిన నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి. 2014లో నర్సంపేట నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు సహకారంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట నియోజకవర్గానికి దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తీసుకొచ్చి, పాకాల సరస్సును నింపి నర్సంపేట ప్రజల గుండెల్లో రైతు బాంధవుడిగా చిరస్మరణీయమైన ముద్ర వేశారు. మాదన్నపేట వాగుపై సిద్దాం నిర్మించి, నర్సంపేట నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా కృషి చేశారు. రైతు బాంధవుడిగా సుదర్శన్ రెడ్డి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి మనసులో చెరగని ముద్ర వేశారు.

## ఉద్యమ సహచరుడి మరణం తీరని లోటన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

### అంతిమయాత్రకు భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు

తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన 2001 నుంచి పెద్ది సుదర్శన్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడిగా కొనసాగారు. ఆయన మృతిపై కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉద్యమ సహచరుడిని, ఆత్మీయుడిని కోల్పోవడం తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# విదేశీ ఉద్యోగార్థుల బాధ్యత టామ్‌కాందే

మొదటిపేజీ తరువాయి

విదేశీ విద్యార్థులకు విద్య అందించడం కూడా ఒక రకమైన సేవల ఎగుమతేనని పీటర్సన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ ఎకనామిక్స్‌కు చెందిన సీనియర్ పరిశోధకుడు మైఖేల్ ఎ. క్లెమెన్స్ తన అధ్యయనంలో పేర్కొన్నారు. అమెరికా సేవల ఎగుమతుల్లో దాదాపు ఐదు శాతం వాటా విదేశీ విద్యార్థుల నుంచే వస్తుందని ఆయన వివరించారు. కొత్త నిబంధనల కారణంగా విదేశీ విద్యార్థుల సంఖ్య తగ్గితే సేవల ఎగుమతులు దెబ్బతిని, అమెరికా వాణిజ్య లోటు మరింత పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.

**ఆవిష్కరణలు, ఉత్పాదకతపై తీవ్ర ప్రభావం**

అంతకంటే పెద్ద సమస్య నైపుణ్యం కలిగిన మానవ వనరుల కొరత అని ఆ అధ్యయనం పేర్కొంది. ముఖ్యంగా సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ (స్టెమ్) రంగాల్లో విదేశీ విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని క్లెమెన్స్ పేర్కొన్నారు. అమెరికాలో చదివి అక్కడే ఉద్యోగాల్లో చేరే విదేశీ విద్యార్థులు సాధారణ గ్రాడ్యుయేట్లతో పోలిస్తే నాలుగు రెట్లు ఎక్కువగా కొత్త పేటెంట్లు నమోదు చేస్తున్నారని తెలిపారు. అమెరికాలో నమోదయ్యే మొత్తం పేటెంట్లలో దాదాపు 10 శాతం వరకు విదేశీ విద్యార్థులే కారణమవుతున్నారని ఆ పరిశోధన పేర్కొంది. అలాగే అమెరికాలో జన్మించిన గ్రాడ్యుయేట్లతో పోలిస్తే ఆరు రెట్లు ఎక్కువగా స్టార్టప్ కంపెనీలను స్థాపిస్తున్నారని వెల్లడించింది. ఇటువంటి ప్రతిభావంతులైన విద్యార్థులు తగ్గిపోతే అమెరికాలో ఆవిష్కరణలు, పరిశ్రమల అభివృద్ధి, ఉత్పాదకతపై తీవ్ర ప్రభావం పడుతుందని అధ్యయనం హెచ్చరించింది.

**భారీ మూల్యం తప్పదు**

ఈ నష్టం విద్యా రంగానికే పరిమితం కాదని పరిశోధకులు స్పష్టం చేశారు. భవిష్యత్తులో రూపుదిద్దుకోలేని కొత్త ఉత్పత్తులు, అభివృద్ధి చెందని తయారీ సాంకేతికతలు, ప్రారంభం కాని స్టార్టప్ సంస్థలు, నమోదు కాని పేటెంట్లు, దేశంలో పుట్టుకు రాని కొత్త పరిశ్రమల రూపంలో అమెరికా ఆర్థిక వ్యవస్థ దీర్ఘకాలిక మూల్యం చెల్లించాల్సి వస్తుందని అధ్యయనం హెచ్చరించింది. దీంతో విదేశీ విద్యార్థులపై కఠిన ఆంక్షలు చివరికి అమెరికానే దెబ్బతీసే అవకాశముందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రపంచ స్థాయి పెట్టుబడి కేంద్రంగా హైదరాబాద్

**హైదరాబాద్, జూలై 31 ((ప్రజా వినికిడి):**
హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. టోక్యో, న్యూయార్క్‌తో పోటీ పడే తెలంగాణ తమ లక్ష్యమని పేర్కొన్నారు. శుక్రవారం మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సీఐఐ నార్తర్న్ రీజినల్ కౌన్సిల్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు రామకృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. పెట్టుబడులకు అత్యంత సురక్షిత రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. రండి... తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి అని పిలుపునిచ్చారు. 2047 నాటికి తెలంగాణ రైజింగ్ చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని వ్యాఖ్యానించారు.

దేశ జీడీపీలో తెలంగాణ వాటాను పదిశాతానికి పెంచడమే తమ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. 2037 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మారుస్తామని చెప్పుకొచ్చారు. పాలసీ పెరాలసిస్ తెలంగాణలో లేదని అభిప్రాయపడ్డారు. మంచి విధానాలు ఏ పార్టీవైనా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. క్యూర్,ప్యూర్, రేర్ మోడల్‌తో తెలంగాణను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. 360 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్డును పారిశ్రామికంగా విస్తరణ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. భారత్ ఫ్యూచర్ సిటీ మచిలీపట్నం 12 లేన్ల రహదారిగా విస్తరిస్తున్నట్లు వివరించారు. తయారీ, సేవలు, వ్యవసాయ రంగాల్లో భారీ పెట్టుబడులకు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. తెలంగాణకు మూడు బు÷-లలెట్ రైళ్లు రానున్నాయని సీఎం వివరించారు. ఏఐ సునామీకి తగ్గట్లుగా స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో ఉద్యోగ నైపుణ్యాలను పెంచుతున్నామని చెప్పుకొచ్చారు. ఏటీసీల్లో చదివిన వారికి వందశాతం ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. తెలంగాణలో అమెజాన్, అదానీ సంస్థలు భారీ పెట్టుబడులు పెడుతున్నాయని వెల్లడించారు. 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నట్లు వివరించారు. ప్రపంచ టాప్-500 కంపెనీలను తెలంగాణకు తీసుకురావడమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. 'థింక్ గ్లోబల్ ..ఇన్వెస్ట్ లోకల్ అంటూ పెట్టుబడిదారులకు సీఎం పిలుపునిచ్చారు. తెలంగాణ అంటే వ్యాపారమని... ఇప్పుడు రైజింగ్ తెలంగాణ అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శనివారం 1ఆగస్టు 2026

## ఎస్ఐఆర్ ఓటర్ నమోదు కార్యక్రమం సందర్భంగా గాజుల రామారం సర్కిల్ వార్డ్ ఆఫీస్ లో డిప్యూటీ కమిషనర్ వెంకట రాములు సమీక్ష సమావేశం..




**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ ఐ ఆర్ ఓటరు నమోదు కార్యక్రమం సందర్భంగా డిప్యూటీ కమిషనర్ వెంకటరాములు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గాజుల రామారం ప్రెసిడెంట్ ఆంజనేయులు, మహాదేవ్‌పురం అధ్యక్షులు సిద్ధ నోళ్ళ సంజీవ్ రెడ్డి,దేగల సతీష్ బాబు,గంగుల అంజలి,గంట శివారెడ్డి,గురు ప్రసాద్ ప్రసాద్,కుంపట్ల శ్రీనివాస్,బుచ్చి రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఓటరిని నమోదు చేయాలని ఈ సందర్భంగా వివరించారు. నియోజకవర్గంలోని ఈ రెండు డివిజన్ల పరిధిలో మొత్తం 33 పోలింగ్ స్టేషన్ బూత్లు ఉండగా, మొత్తం 38,247 మంది ఓటర్లు ఉన్నారు.ఇప్పటివరకు 23,315 మంది ఓటర్ల డిస్టిలేషన్ (ధృవీకరణ) పూర్తయింది, ఇది 60.96%.అలాగే 11,255 మంది ఓటర్లు గైర్హాజరు, మరణం లేదా ఇతర కారణాల వల్ల వారిని జాబితా నుంచి తొలగించాల్సిన వారిగా గుర్తించబడ్డారు.ఇది 29.43%.ప్రస్తుతం 3,777 మంది ఓటర్ల నమోదు/ధృవీకరణ మాత్రమే పెండింగ్‌లో ఉంది.వీరిలో చాలామంది స్థానికంగా అందుబాటులో లేకపోవడం, సంప్రదించడానికి ఫోన్ నంబర్లు లేకపోవడం వంటి కారణాల వల్ల కొంత జాప్యం ఏర్పడుతోంది అని అన్నారు.ఈ పెండింగ్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా నూరు శాతం పూర్తిచేయాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు. వారి ఆదేశాల మేరకు గడువులోగా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామని తెలియజేశారు.

## టిఆర్పీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా మహేష్ గౌడ్ నియామకం



**ఎల్బీనగర్,జులై 31/(ప్రజావినికిడి):**
తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా భిమాగోని మహేష్ గౌడ్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.పార్టీ అధినేత మల్లన్న ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్ నియమించారు.తన మీద నమ్మకంతో రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల పార్టీ అధినేత తీన్మార్ మల్లన్నకు,రాష్ట్ర యువజన అధ్యక్షుడు బొడ్డుపల్లి చంద్రశేఖర్ కు ధన్యవాదాలు తెలిపారు.పార్టీ ఆదేశాల మేరకు నడుచుకుంటూ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు.రాష్ట్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీని అధికారంలోకి తీసుకరావడానికి పనిచేస్థానన్నారు

## పోతరాజు సోమ విజయ్ కుమార్ ముదిరాజ్ ను సన్మానించిన ఎమ్మెల్యే రాజా సింగ్



**హిమాయత్ నగర్,(ప్రజా వినికిడి):** తెలంగాణ సాంస్కృతికి, సాంప్రదాయాలకు ప్రత్యేకంగా బోనాల పండుగ అని శాసనసభ సభ్యులు టి. రాజాసింగ్ అన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రాజాసింగ్ నివాసంలోని కాన్ఫరెన్స్ హాలులో గత 33 సంవత్సరాలుగా నిర్విరామంగా గోల్కొండ, సుల్తాన్ సాయి, గౌలిపుర దేవాలయాలలో వివిధ జిల్లాలలో పాటు పాత నగరంలో బోనాల పండుగను పురస్కరించుకొని పోతరాజుగా వేశాన్ని నిత్యం ధరిస్తున్న సోమ విజయ్ కుమార్ ముదిరాజ్ ను శాసనసభ సభ్యులు టి.రాజాసింగ్ శాలువా,జ్ఞాపిక పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రాజాసింగ్ మాట్లాడుతూ, ఆషాడ మాసం అమ్మవారి బోనాల పండుగ జాతరను హైదరాబాద్ నగరంలో ఘనంగా నిర్వహించి జాతర ఊరేగింపు ఉత్సవాలను సోదర భావంతో ఐక్యంగా ఉత్సాహంగా జరుపుకోవాలని నగర ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమ విజయకుమార్ పోతురాజు మాట్లాడుతూ, గత 33 సంవత్సరాలుగా పోతరాజుగా కళ్ళను గుర్తించి నన్ను సన్మానిస్తున్న అందుకు రాజా సింగ్ తెలంగాణ మేధావుల పురం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా బోనాల పండుగను పురస్కరించుకొని గోల్కొండ ఎల్లమ్మ తల్లి, అమ్మవారి గౌలిపుర కోట మైసమ్మ దీవెనలతో అన్న ప్రసాద కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నానని విజయ్ పోతురాజు తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ శాసనసభ సభ్యులు టి.రాజాసింగ్ ను శాలువా,జ్ఞాపిక, పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో టిసిసి రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు కె.రవీందర్, కోఆర్డినేటర్లు జి. వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య, మహేష్,సాయిరాం,జగదీష్ చారి,హర్ష యాదవ్ తదితరులు పోతరాజు సోమ విజయకుమార్ కు ఈ సందర్భంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలని కోలన్ హన్మంత్ రెడ్డికి వినతి పత్రం




**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ పరిధి లోని రాజీవ్ గృహకల్పలో శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం మరియు శ్రీ నల్ల పోచమ్మ దేవస్థానం అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించాలని కోరుతూ, శుక్రవారం బాచుపల్లిలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నీ ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా దేవాలయాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించేందుకు తన వంతు సహకారం అందిస్తానని కొలన్ హన్మంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం రాజీవ్ గృహకల్పలో జరగనున్న బోనాల మహోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో టెంపుల్ ప్రెసిడెంట్ పితాని శ్రీనివాస్ రావు, టెంపుల్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, కుమార్ రెడ్డి, రాంచందర్ నాయక్,రమణ, ప్రభాకర్ రెడ్డి, కూరగాయల శివ,వారికుప్పల దశరథ్,తోట బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 2న నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్
## నిర్వహించనున్న మై భారత్ తెలంగాణ దేశవ్యాప్తంగా 10,000కు పైగా కేంద్రాల్లో
# యువతతో ప్రధానమంత్రి వర్చువల్ సంభాషణ

**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు & క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మై భరత్ తెలంగాణ, 2047 నాటికి మాదకద్రవ్య రహిత భారతదేశం లక్ష్యంగా 2026 ఆగస్టు 2న రాష్ట్రవ్యాప్తంగా నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.ఈ రాష్ట్రస్థాయి కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లోని శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, రంగారెడ్డి జిల్లాలోని సిఎంఆర్ టెక్నికల్ క్యాంపస్, సిద్ధిపేటలోని కావేరి విశ్వవిద్యాలయంవరంగల్‌లోని వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలలో ప్రధాన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. అదనంగా మరో ఐదు జిల్లాల్లో జిల్లా స్థాయి కార్యక్రమాలు నిర్వహించి, యువత, విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సేవకులు, సామాజిక సంస్థలు కలిసి "నషా ముక్త యువ ప్రతిజ్ఞ" చేయనున్నారు.
ఈ కార్యక్రమం కేంద్ర యువజన వ్యవహారాలు & క్రీడల మంత్రిత్వ శాఖ చేపట్టిన దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా నిర్వహించబడుతోంది.ఈ సందర్భంగా గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా యువతతో వర్చువల్‌గా సంభాషించి, 10,000కు పైగా కేంద్రాల్లో ఒక కోటి మందికి పైగా యువతతో నషా ముక్త యువ ప్రతిజ్ఞ చేయించనున్నారు.తెలంగాణలో నిర్వహించే కార్యక్రమాల్లో సామూహిక ప్రతిజ్ఞ, అవగాహన ర్యాలీలు, యువజన సమావేశాలు, సాంస్కృతిక




కార్యక్రమాలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై యువతలో అవగాహన కల్పించడంతో పాటు,వారిని మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములను చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.
ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పరిపాలన, విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు,ఎన్ ఎస్ఎస్,ఎన్ సి సి,ఎందుకు , యువజన సంఘాలు, ప్రభుత్వ శాఖలు, ఆధ్యాత్మిక సంస్థలు స్వచ్ఛంద సంస్థలతో మై భారత్ తెలంగాణ విస్తృత స్థాయిలో సమన్వయం చేపట్టింది.
ఈ సందర్భంగా శ్రీ చి.అన్వేష్,స్టేట్ డైరెక్టర్,మై భారత్ తెలంగాణ మాట్లాడుతూ, నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్' కేవలం ఒక అవగాహన కార్యక్రమం మాత్రమే కాదు, మాదకద్రవ్య రహిత భారతదేశ నిర్మాణానికి యువతను భాగస్వామ్యం చేసే జాతీయ ఉద్యమం. ఆగస్టు 2న నిర్వహించే ఈ కార్యక్రమంలో తెలంగాణలోని ప్రతి యువకుడు, విద్యాసంస్థ, ప్రభుత్వ శాఖ, సామాజిక సంస్థ చురుకుగా పాల్గొని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండే ప్రతిజ్ఞ చేయాలని కోరుతున్నాం. సమిష్టి కృషి, యువశక్తి భాగస్వామ్యంతో వికసిత్ భారత్2047 లక్ష్య సాధనకు మనమందరం కలిసి ముందుకు సాగుదాం అని పేర్కొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళులర్పించిన బిఆర్ఎస్ శ్రేణులు..



**కుత్బుల్లాపూర్,(ప్రజావినికిడి)** తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం పట్ల పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఆయన మృతికి సంతాపంగా నిజాంపేట్ సర్కిల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు సాంబశివరెడ్డి మహిళలు యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు

# 20వ రాజీవ్ గాంధీ మెమోరియల్ ఎన్ఎస్ యుఐ స్పోర్ట్స్ మీట్ పోస్టర్ ఆవిష్కరణ..

**రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న ఎన్ఎస్ యుఐ.. -జాతీయ అధ్యక్షులు వినోద్ జాఖర్..**

**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
భారత జాతీయ విద్యార్థి సంఘం (ఎన్ ఎస్ యుఐ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న 20వ రాజీవ్ గాంధీ మెమోరియల్ ఎన్ ఎస్ యుఐ స్పోర్ట్స్ మీట్- 2026 అధికారిక పోస్టర్‌ను ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షులు వినోద్ జాఖర్ న్యూఢిల్లీ లో ఉన్న ఎన్ ఎస్ యుఐ జాతీయ కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వినోద్ జాఖర్ మాట్లాడుతూ, మాజీ ప్రధానమంత్రి భారత రత్న రాజీవ్ గాంధీ యువతకు చూపిన దార్శనికతను, విద్యార్థి శక్తిని బలోపేతం చేయాలనే సంకల్పాన్ని ఎన్ఎస్ యుఐ నిరంతరం ముందుకు తీసుకెళ్తోందన్నారు.క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వం, జట్టు స్ఫూర్తి మరియు సామాజిక బాధ్యత పెంపొందుతాయని పేర్కొన్నారు.
గత 19 సంవత్సరాలుగా నిరంతరాయంగా రాజీవ్ గాంధీ మెమోరియల్ ఎన్ఎస్ యుఐ స్పోర్ట్స్ మీట్‌ను విజయవంతంగా నిర్వహిస్తూ వేలాది మంది



విద్యార్థులకు వేదికను కల్పిస్తున్న టిజి-ఎన్ఎస్ యుఐనాయకుడు గొల్ల జాన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని ప్రశంసించారు.
అదేవిధంగా,2026 ఆగస్టు 17 నుండి 22 వరకు తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్‌లోని హెచ్ఎంటి గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న 20వ రాజీవ్ గాంధీ మెమోరియల్ ఎన్ ఎస్ యుఐ స్పోర్ట్స్ మీట్‌కు తాను స్వయంగా హాజరవుతానని, ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోనే ఒక ఆదర్శ విద్యార్థి క్రీడా మహోత్సవంగా తీర్చిదిద్దేందుకు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జాతీయ ఎన్ ఎస్ యుఐ ప్రధాన కార్యదర్శి అనులేక , జాతీయ కోఆర్డినేటర్ మన్నె జీవన్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నాగేంద్ర బాబు, వర్ధన్,ఇతర జాతీయ,రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని విశ్వసిస్తున్న ఎన్ఎస్ యుఐ రాజీవ్ గాంధీ ఆశయాల స్ఫూర్తితో విద్య, క్రీడలు, సామాజిక చైతన్యం, నాయకత్వ వికాసానికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

# ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బీసీ సంక్షేమ సంఘం నిరసన ధర్నా -14 లక్షల మంది విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించాలి**





**ఎల్బీనగర్,జులై 31/(ప్రజావినికిడి):**
రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు హయత్ నగర్ ఎమ్మార్వో కార్యాలయం ముందు బీసీ సంఘ నాయకులు ఎత్తిరీ భీమ్రాజ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి నిరసన ధర్నా చేపట్టారు. 14 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన సుమారు 8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను చెల్లించాలన్నారు.విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకుండా పాత పద్ధతిలోనే ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని కొనసాగించాలని కోరారు.ఫీజుల బకాయిలు అందక కళాశాలలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, అధ్యాపకులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు.
ఫీజు రీయింబర్స్మెంట్ పథకంపై ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, విద్యావేత్తలు బీసీ,ఎస్సీ,ఎస్టీ సంఘాలతో చర్చించాలని డిమాండ్ చేశారు.
బకాయిలను వెంటనే విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా నిరసన ధర్నాలు చేపట్టి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# కుట్టు శిక్షణ పొందిన వారికి ఉచిత మిషన్ల పంపిణీ

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న: నాచారం సీఐ ధనుంజయ, ఎస్సై మైబెలి**



**నాచారం,(ప్రజా వినికిడి):**అమెరికాలోని హోప్ ఫర్ హ్యూమానిటీ సంస్థ, విజయవాడకు చెందిన అలర్ట్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మల్లాపూర్ సూర్యనగర్ కాలనీలో నిర్వహిస్తున్న పద్మ ఫ్యాషన్ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం 11వ బ్యాచ్ మహిళలకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాచారం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ,సబ్ ఇన్స్పెక్టర్ మైబెలి, డబ్ల్యూఏఎస్ఐ రజిని హాజరై, శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన మహిళలకు తమ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా స్వావలంబన సాధించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సత్య ప్రసాద్, శ్రీకాంత్,శిక్షణ కేంద్ర నిర్వాహకులు సరిత, నరేంద్ర, అలాగే ఈ 11 వ బ్యాచ్ మహిళలకు అమెరికాలోని పీటీఏ సంస్థ సభ్యుల విరాళంతో సహకరించిన స్రవంతి,సుభాష్ కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.హోప్ ఫర్ హ్యూమానిటీ ఆధ్వర్యంలో నడుస్తున్న పద్మ పని కోనేరు మల్లాపూర్ సెంటర్ దాదాపు మూడు సంవత్సరాల నుండి నడపడం జరుగుతుందని ఇప్పటికీ 11 బ్యాచ్లు మొత్తం కలిపి 60 మంది మహిళల వరకు నేర్చుకున్నారు అని హోప్ ఫర్ హూమానిటీ ఫౌండర్ కోటేశ్వర రావు తెలిపారు.

# గోదావరి ముంపులో గ్రామాలు

**26,గ్రామాలకు రాకపోకలు బంద్**




**వాజేడు,ఆగష్టు 1,(ప్రజావినికిడి):**
వాజేడు మండలంలో గోదావరి,పదమూడు గ్రామాలను చుట్టు ముట్టింది, ఏడుజర్లపల్లి, పూసూరు, దూలాపురం, సుందరయ్య కాలనీ, గుమ్మడిదొడ్డి, చీకుపల్లి, కోయవీరాపురం, పెద్దగొల్లగూడెం, టేకులగూడెం, గంగారం, చంద్రుపట్ల, కృష్ణాపురం, కడెకల్, గ్రామాల చుట్టూ గోదావరి నీరు చేరింది ఇందులో ఏడుజర్లపల్లి, దూలాపురం, గుమ్మడిదొడ్డి, చీకుపల్లి, కోయవీరపురం, పెద్దగొల్లగూడెం, గ్రామాల చుట్టూ గోదావరి ముంపు చేరడంతో లోతట్టు ప్రాంత ప్రజలు అధికారులు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు చేరారు గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి ఉప్పొంగింది ప్రస్తుతం పేరూరు వద్ద 20 మీటర్లకు చేరింది దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి జాతీయ రహదారి సైతం ముంపు నకు గురైంది దూలాపురం, గుమ్మడిదొడ్డి, చీకుపల్లి, పెద్దగొల్లగూడెం, టేకులగూడెం వద్ద గల 163,జాతీయ రహదారి సైతం గోదావరి ముంపునకు గురయ్యాయి



గోదావరి తగ్గాలి అని పూజలు చేస్తన్న మహిళలు

# పడవ సహాయంతో పునరుద్ధరణ చేపట్టిన అధికారులు



**వాజేడు,ఆగష్టు 1,(ప్రజావినికిడి):**
గోదావరి నదిలో బ్యాక్వాటర్ భారీగా పెరగడంతో వాజేడు మండల పరిధిలోని 11 కేవీ గుమ్మడిదొడ్డి ఫీడర్ కింద ఉన్న ఏరియల్ బంచ్డ్ లైన్ (ఎబిఎల్) పంపిణీ ట్రాన్స్ఫార్మర్లు (డిటిఆర్లు) నీట మునిగిపోయాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో టిజిఎన్పిడిసిఎల్ అధికారులు వెంటనే అప్రమత్తమై, ములుగు సూపరింటెండింగ్ ఇంజనీర్ పర్యవేక్షణలో, ఏటూరునాగారం డివిజన్ డివిజనల్ ఇంజనీర్ ఆధ్వర్యంలో, వాజేడు అసిస్టెంట్ ఇంజనీర్ మరియు ముగ్గురు సిబ్బంది పడవ సహాయంతో నీట మునిగిన ప్రాంతాలకు చేరుకుని అత్యవసర చర్యలు చేపట్టారు.భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ,నీటిలో మునిగిన 14 ఏబీఎల్ డీటీఆర్లను విద్యుత్ వ్యవస్థ నుంచి వేరు (డిస్కనెక్ట్) చేసి, ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా విద్యుత్ సరఫరాను విజయవంతంగా పునరుద్ధరించారు.దీంతో ధూలాపురం, సుందరయ్య కాలనీ, గుమ్మడిదొడ్డి, ఇప్పగూడెం, చీకుపల్లి, పెద్దగొల్లగూడెం, చెరుకూరు, శ్రీరాం నగర్ గ్రామాల్లో విద్యుత్ సరఫరా తిరిగి పునరుద్ధరించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ,పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని టిజిఎన్పిడిసిఎల్ అధికారులు తెలిపారు. ప్రజలు నీటిలో మునిగిన విద్యుత్ స్తంభాలు, తీగలు, ట్రాన్స్ఫార్మర్లకు దూరంగా ఉండాలని, ఏవైనా విద్యుత్ సంబంధిత అత్యవసర సమస్యలు గమనించిన వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయం తెలుసుకున్న ఎనిమిది గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.



# షాద్ నగర్ లో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం కర పత్రాల ఆవిష్కరణ..

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
సెప్టెంబర్ 16 తేదీన నిర్వహించ తలపెట్టిన తెలంగాణ ఉద్యమకారుల రెండు తరాల అపూర్వ సమ్మేళనం కరపత్రాన్ని స్థానిక ఉద్యమ కారుల ఆధ్వర్యంలో శు క్రవారం షాద్ నగర్ బ్లాక్ ఆఫీస్ అవరణలో అమరవీరుల స్థూపం వద్ద విడుదల చేసిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇటి స్థలం పింఛన్ గుర్తింపు కార్డు ఇవ్వాలని ప్రధాన డిమాండ్ తో సెప్టెంబర్16వ తేదీన (ఉస్మానియా యూనివర్సిటీ )హైదరాబాదులో తెలంగాణ ఉద్యమకారుల రెండు తరాల అపూర్వ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ శతాబ్ద కాలంలో అతిపెద్ద ఉద్యమం జరిగింది అంటే అది కేవలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం మాత్రమే,అంత పెద్ద ఉద్యమానికి నాయకత్వం వహించిన తెలంగాణ ఉద్యమ వీరులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాం.అదేవిధంగా ప్రాణాలు కోల్పోయిన అమరులకు ఘనమైన నివాళులు అర్పిస్తున్నాం.తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో స్వరాష్ట్రం కోసం ప్రాణాలు తిరిగించి ఉద్యమించినఉద్యమకారులందరినీ గౌరవించుకోవడానికి తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం నిర్వహిస్తున్నాం.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం దక్కలేదు ఏదో కొంతమందికి చిన్న చిన్న పదవులు ఇచ్చిన ముఖం చాటేశారు తప్ప తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేసిన విద్యార్థి ఉద్యమ నాయకులకు కార్మికులకు తగిన ఫలాలు దక్కలేదు అలాంటి సందర్భంలో ప్రజా ప్రభుత్వం పాలనలోకి వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను గుర్తించాలని కేశవరావు గారి ఆధ్వర్యంలో కమిటీ వేసి గుర్తింపు చర్యలు చేపట్టడం జరిగింది ఈ చర్యను తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆహ్వానిస్తుంది. అదే సమయంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వేలాదిమంది ఉద్యమకారుల పైన పోలీసు కేసు కాకపోవడం వల్ల ఉద్యమంలో చురుకుగా



పాల్గొన్నఅందరికీఉద్యమకారులకు ఇవ్వవలసిన దక్కవలసిన ఫలాలు దక్కకుండా పోతావేమో అనే అపోహములో అందరమూ ఉన్నాము,ఇలాంటి అపోహల ఉన్నసందర్భంలోఉద్యమకారులు అంత సంఘటితమై వారి హక్కుల కోసం పోరాడాల్సిన సమయంఆసన్నమైనది. తెలంగాణ రాష్ట్ర కోసం వారి వారి స్థాయిలో ఉద్యమం చేసిన వారిని అందరిని గుర్తించి తెలంగాణ ఉద్యమకారులకు దక్కవలసిన ఫలాలను అందించే బాధ్యత తెలంగాణ ఉద్యమకారుల సంఘంపై ఎంతైనా ఉంది అని అన్నారు.

**తెలంగాణ ఉద్యమకారుల ప్రధానమైన డిమాండ్స్..**
ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలి. ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సహాయం చేయాలి. ఉద్యమకారులకు గుర్తింపు కార్డు ఇవ్వాలి. ఉద్యమకారులకు పింఛన్ ఇవ్వాలి. నాలుగు ప్రధానమైన డిమాండ్తో అప్పటి తెలంగాణ విద్యార్థి ఉద్యమ రథసారథి విద్యార్థి జేఏసీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో అనేక మంది మంత్రులకు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అదేవిధంగా మీడియా సమావేశాలు నిర్వహించి ఈ మూడు డిమాండ్లను చెప్పడం జరిగింది కావున తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరూ పిడమర్తి రవి ఆధ్వర్యంలో ఉద్యమకారులకు రావలసిన ఈ న్యాయమైన వాట గురించి తమ గొంతులు వినిపించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి



చేశారు,తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డు ఇవ్వాలని అదేవిధంగా సంక్షేమ పథకాలను అందించాలని ప్రజా ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పీటీసీ సభ్యుడు తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి.వెంకట్ రాంరెడ్డి,కౌన్సిలర్ దిలీప్ కుమార్,బి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బోరెల్లి సురేష్, ఓయూ జేఏసీ నేత,రహీమ్,విద్యార్థి నేత జాంగారి రవి, ఉద్యమ కారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,నేతలు నడి కూడ యాదగిరి యాదవ్,ఆర్ల యాదయ్య యాదవ్,మేకల వెంకటేష్,అదేట్ల రాజు,రవి కుమార్ గౌడ్,బీరప్ప,కుడుముల మల్లేష్,మహేందర్,మైలారం విశాల్, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఈఎన్ టి ఆస్పత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా డాక్టర్ డీకే వీణ నియామకం..

**షాద్ నగర్,జూలై 31, (ప్రజావినికిడి):**
పట్టణానికి చెందిన ప్రముఖ స్పీచ్ పాథాలజిస్ట్ డీకే వీణ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ నియామక ఉత్తర్వులను శు క్రవారం హైదరాబాద్లోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో అందుకున్నారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన నియామక ప్రక్రియలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన ఆమె, తెలంగాణ రాష్ట్ర హైదరాబాదులోని(ఈఎన్ టి)ఆస్పత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (స్పీచ్ పాథాలజీ)గా నియామకం పొందారు.గత 15 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ఈఎన్టీ ఆస్పత్రిలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన స్పీచ్ పాథాలజిస్ట్గా సేవలందించిన డీకే వీణ,వినికిడి లోపం ఉన్న చిన్నారులకు మాటలు వచ్చేలా చేసి ప్రపంచాన్ని పరిచయం చేయడంలో విశేష కృషి చేశారు. ముఖ్యంగా కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స చేయించుకున్న చిన్నారులకు స్పీచ్ థెరపీ అందిస్తూ,వారిలో మాట్లాడే సామర్థ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారు.ఆమె సేవల ఫలితంగా అనేక మంది మూగ,చెవిటి చిన్నారులు సాధారణ జీవితంలోకి అడుగుపెట్టడం ఆమె అంకితభావానికి నిదర్శనంగా నిలిచింది.డీకే వీణ.. మైసూరులోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ లో ఉన్నత విద్యను అభ్యసించి,మాస్టర్ ఇన్ ఆడియాలజీ అండ్ స్పీచ్-లాంగ్వేజ్ పాథాలజీ (ఎంఏఎస్ఎల్ పి) పట్టా పొందారు.విద్యా ప్రతిభ,వృత్తిపరమైన నైపుణ్యం,సేవాభావంతో రాష్ట్రంలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వ నియామకాన్ని




సాధించారు.ఇప్పటికే 2024లో ఆమె అందించిన విశిష్ట సేవలకు గుర్తింపు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రత్యేక సత్కారం అందుకున్న డాక్టర్ డికే.వీణప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో చేపట్టిన నియామకాల ద్వారా ప్రభుత్వ సేవలో చేరడం తనకు ఎంతో గౌరవంగా భావిస్తున్నట్లు డీకే వీణ తెలిపారు.షాద్నగర్లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసి,తన కృషి,పట్టుదలతో రాష్ట్రంలో ప్రథమ ర్యాంకు సాధించి ప్రభుత్వ ఉద్యోగం పొందడం షాద్నగర్ ప్రాంత ప్రజలకు గర్వకారణమైంది.ఈ సందర్భంగా కన్జూమర్ కమిషన్ మీడియేటర్ డి.గోపాల్ నారాయణ,డీకే వీణ కుటుంబ సభ్యులు,బంధువులు, మిత్రులు,షాద్నగర్ ప్రజలు ఆమెకు హృదయపూర్వక అభినందనలు


డాక్టర్ డీకే వీణ ను అభినందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

తెలిపారు.అలాగే తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహలకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా డీకే వీణ మూగ,చెవిటి చిన్నారులకు మరింత నాణ్యమైన సేవలు అందించి,వైద్యరంగంలో విశిష్ట గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు.

# విద్యార్థుల్లో నాయకత్వ స్ఫూర్తికి పెద్దపీట

**నాగోల్ లోని సెంట్ జాన్సన్ స్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ సెరిమనీనూతన విద్యార్థి క్యాబినెట్‌కు బాధ్యతల అప్పగింత..**

**సేవాభావం,క్రమశిక్షణతో ముందుకు సాగాలి:నాగోల్ సిఐ మహమ్మద్ మక్బూల్ జానీ**




**నాగోల్,(ప్రజావినికిడి):** విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం, సేవాభావాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో సెంట్ జాన్సన్ స్కూల్‌లో శుక్రవారం ఇన్వెస్టిచర్ సెరిమనీని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రామ్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ మమతారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన విద్యార్థి క్యాబినెట్ సభ్యులకు బ్యాడ్జీలు, సాష్‌లు అందజేసి బాధ్యతల ప్రమాణ స్వీకారం చేయించారు.కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థులు మార్చ్‌పాస్ట్ నిర్వహించి అతిథులకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్కూల్ క్యాబినెట్‌లో ఎన్నికైన హెడ్ బాయ్,హెడ్ గర్ల్‌తో పాటు వివిధ హౌస్ కెప్టెన్లు,వైస్ కెప్టెన్లు,ప్రిఫెక్ట్‌లకు బాధ్యతల గుర్తింపుగా బ్యాడ్జీలు, సాష్‌లు అలంకరించారు. అనంతరం నూతన నాయకత్వ బృందం బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తామని, పాఠశాల ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ప్రమాణ స్వీకారం చేసింది.ఈ సందర్భంగా నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ మాట్లాడుతూ నాయకత్వం అనేది హోదా కాదు.బాధ్యత నిజమైన నాయకుడు తన మాటలతో కాకుండా తన ఆచరణతోనే ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాడు. క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం, అంకితభావంతో పనిచేసే వ్యక్తికే సమాజంలో గౌరవం లభిస్తుంది. విద్యార్థులు చిన్నప్పటి నుంచే మంచి విలువలను అలవర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించగలరు.అని పేర్కొన్నారు.

పాఠశాలలో ప్రతి విద్యార్థి తన బాధ్యతను గుర్తించి జట్టు స్ఫూర్తితో ముందుకు సాగాలని, నాయకత్వం అనేది అందరినీ కలుపుకొని ముందుకు తీసుకెళ్లే సామర్థ్యమని వివరించారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా సమానంగా అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, బాధ్యత,సేవా దృక్పథాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.

ఎస్సై శివ నాగ ప్రసాద్ మాట్లాడుతూ, ఇన్వెస్టిచర్ సెరిమనీ విద్యార్థుల్లో నాయకత్వ నైపుణ్యాలను వెలికితీసే ముఖ్యమైన కార్యక్రమమని పేర్కొన్నారు. విద్యార్థి నాయకులు తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తూ పాఠశాలలో క్రమశిక్షణ, ఐక్యత,సహకార భావనను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో ఐమాక్స్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**సొంత నిధులతో రెండు ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**




**షాద్ నగర్,(ప్రజావినికిడి):**

జిల్లెడ్‌చౌదరిగూడ మండల పరిధిలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన సొంత నిధులతో రెండు హై మాస్ట్ లైట్స్ లను ఏర్పాటు చేశారు.చీకట్లను పారద్రోలుతూ గ్రామ కూడలిలో మెరుగైన వెలుతురును అందించేందుకు తన సొంత నిధులతో గ్రామం లో హైమాక్స్ లైట్స్ ఏర్పాటు చేయడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా హైమాక్స్ లైట్లలను గురువారం రాత్రి ఎమ్మెల్సి నవీన్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎల్కిచర్ల గ్రామ సర్పంచ్ సోని శేఖర్,కొందుర్గు మండల జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, మహదేవ్ పూర్ గ్రామ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి జిల్లేడు చౌదరి గూడ మండల మాజీ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మీదిగడ్డ బాబురావు,గుంజల్ పహాడ్ గ్రామ సర్పంచ్ వెంకటయ్య,ఎదిర గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి దామోదర్ రెడ్డి, ముష్టిపల్లి గ్రామ సర్పంచ్ జంగయ్య, మల్కాపడ్ గ్రామ సర్పంచ్ రవీందర్,వీరన్న పేట్ గ్రామ సర్పంచ్ సుమలత వెంకట్ రాములు, చింతకుంట తండ గ్రామ సర్పంచ్ దేవి రాంచరణ్,మండల్ ఉప సర్పంచ్ సంఘం అధ్యక్షులు దిమ గణేష్,పెద్ద ఎల్కిచర్ల గ్రామ ఉప సర్పంచ్ గుడిసె బాలరాజ్,తుమ్మలపల్లి గ్రామ ఉప సర్పంచ్ శేఖర్,ముష్టి పల్లి గ్రామ ఉప సర్పంచ్ కన్న మల్లేష్,ఏదిర గ్రామ ఉప సర్పంచ్ భాస్కర్,ఉప సర్పంచ్ ఖలీం,మాజీ ఎంపీటీసీ రమేష్, మాజీ సర్పంచ్ లు గౌస్,హరినాయక్,గోపాల్ నాయక్, ప్రేమ్ కుమార్,నాయకులు రమేష్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, బోళ్ల రాజు, రాంరెడ్డి,నర్సింలు గుజ్జంపల్లి శ్రీనివాస్ రెడ్డి,సలీం,అరవింద్ రెడ్డి,వినోద్ నాయక్,రాంరెడ్డి,కుర్వ మల్లయ్య, దిమ నరేష్, మురళి, గాలిగూడ శేఖర్, అమీర్,చెందు,హరీష్ రెడ్డి,దిక్షిత్ రెడ్డి,నవీన్ పటేల్,అర్. యాదయ్య,డి. నర్సింలు,సి. నాగయ్య, పి. యాదయ్య,కె.ప్రతాప్ రెడ్డి,బి జగహన్,ఎస్ డి. రియాజ్ ఎస్ డి. ఆజాద్,ఎస్ డి. నజీన్, కార్తీక్,బుగ్గయ్య, డి.శ్రీను,బి. మల్లేష్, కుమ్మరి శేఖర్,మల్లేష్, చందు నాయక్, నరేష్,సోహెల్, కావాలి నర్సింలు, జక్కం బాలు, తాండ్ర లక్ష్మయ్య, సత్యం గౌడ్, బుక్క అలీ, ఆరిఫ్,అస్లాం, కైఫ్,లక్ష్మయ్య, నర్సింలు,గౌవిల్లా కావాలి సత్యం, అజిజ్ మియా,అంజయ్య,రాములు, గిరా మోని శేఖర్,శేఖర్,వెంకటేష్,నర్సింహులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని

# భువనగిరిలో మహాధర్నా

**భువనగిరి,(ప్రజా వినికిడి):** విద్యార్థులకు రావలసిన 8వేల కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాక్ట్ రద్దు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని వేల మంది విద్యార్థులతో కలసి భువనగిరిలో మహా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థి నాయకులు బస్సుల పైకెక్కి నినాదాలు తదినంతరం శాంతియుతంగా ధర్నా ముగించారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ,విద్యార్థులకు రావలసిన 8 వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుందన్నారు. ఈ ప్రభుత్వం, విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాక్ట్ రద్దు చేయాలి, పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలి.పాత పద్ధతిలోనే విద్యార్థులకు బకాయిలు చెల్లించాలి. విద్యాశాఖ మంత్రిని నియమించి వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి. రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న మీద చేసిన వ్యాఖ్యలు సీఎం రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలి. మూసి సుందరీకరణ ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయి గాని విద్యార్థులకు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండయా ప్రభుత్వం స్కాలర్షిప్లు ఇవ్వక విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు. కాలేజ్ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం



పట్టించుకోవడం లేదు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందని అన్నారు. ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి సంక్షేమ హాస్టల్లకు సొంతభవనాలు నిర్మించాలి.అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి.మెస్ చార్జీలు పెంచాలి. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు ఇవ్వాలి 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది. తక్షణమే రాష్ట్రప్రభుత్వం స్పందించి 8 వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లైన్ పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన హెచ్చరించారు. ధర్నా కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పల్లపు దుర్గయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సాయిలు, విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల అనిల్,చిల్లర యశ్వంత్,జినుకల జస్వంత్, అరుణ్,ప్రవీణ్, శివ,లవ్దే రామ్ చరణ్ నాయక్ , లింగస్వామి, శ్రీకాంత్,హరీష్, దామోదర్, ప్రశాంత్,లోకేష్, మానస, సంతోష,శైలజ, విఘ్నేశ్వరి, మౌనిక,సాత్విక తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణి స్త్రీ ని ఆసుపత్రికి చేర్చిన ఎన్డీఆర్ఎఫ్ బృందం

**పెద్దగొల్లగూడెం నుండి వాజేడుకి పడవలో తరలింపు 108లో ఆసుపత్రికి**

**వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రాధాన్యతా సహాయక చర్యలు**



**వాజేడు,జులై 1, (ప్రజావినికిడి):** గోదావరి నది వరదల కారణంగా రాకపోకలు నిలిచిపోయిన సమయంలో ప్రసవ వేదనతో బాధపడుతున్న ఓ గర్భిణిని ఎన్డీఆర్ఎఫ్ బృందం సమయస్ఫూర్తితో స్పందించి సురక్షితంగా రక్షించింది.వరద నీరు రోడ్డు మార్గం పూర్తిగా తెగిపోవడంతో ములుగు జిల్లా వాజేడు మండలం పెద్దగొల్లగూడెం గ్రామానికి చెందిన గర్భిణి అత్యవసర పరిస్థితిలో చిక్కుకుంది. సమాచారం అందిన వెంటనే రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్ బృందం ప్రత్యేక పడవ ద్వారా గర్భిణిని వరద నీటి మధ్య నుండి సురక్షిత ప్రాంతానికి తరలించింది.అక్కడి నుండి 108 అంబులెన్స్ ద్వారా సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తక్షణ వైద్య చికిత్స అందేలా చర్యలు చేపట్టారు.తల్లీబిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వరద ప్రభావిత ప్రాంతాల్లో గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి ప్రాధాన్యత ఇస్తూ సహాయక చర్యలు కొనసాగిస్తున్నామని తెలిపారు.ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వరద నీటిలోకి వెళ్లవద్దని, అధికారుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్డీఆర్ఎఫ్ బృందం చూపిన చొరవపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. సమయానికి వచ్చి ప్రాణాలు కాపాడారు అని కొనియాడారు.

# నిలువ నీడలేని చెన్నం రాజుకు వెంటనే ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేసి కుటుంబాన్ని ఆదుకోవాలి

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెనుమల్ల రామకృష్ణారెడ్డిడిమాండ్**



**వాజేడు,ఆగష్టు 1,(ప్రజావినికిడి):** గత రాత్రి షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధమై రోడ్డు పాలైన చెన్నం రాజ్ కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించి చెన్నం రాజు కుటుంబానికి వారానికి సరిపడా సరుకులు అలాగే నిత్యవసర సరుకులు గిన్నెలు ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం ని అందజేశారు. చెన్నం రాజుకు మనోధైర్యాన్ని నింపుతూ ప్రభుత్వం తక్షణమే చెన్నం రాజుకు డబల్ బెడ్ రూమ్ మంజూరు చేసి వారి జీవనోపాధి అయిన ఫోటోగ్రాఫర్ కు సంబంధించిన కెమెరాలు ల్యాప్టాప్ కంప్యూటర్ సామాగ్రి పూర్తిగా మంటల్లో కాలిపోయినందున అతని జీవనోపాధికి ప్రభుత్వం తక్షణ సహాయాన్ని అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు ముడిగ. తిరుపతి యాదవ్,మాజీ ఎంపీటీసీ గొంది రమణరావు ,ఎస్సీ సెల్ నాయకులు చెన్నం.సాంబశివరావు, చెన్నం సమ్మయ్య సీనియర్ నాయకులు తల్లడి వెంకటేశ్వర్లు జాపాకుల తాతారావు యూత్ నాయకులు గౌరబోయిన శ్రీకాంత్,శగం ప్రశాంత్,కుడుముల చంటి బోదబోయిన సత్యం,మాజీ ఉప సర్పంచ్ కల్లూరి సతీష్ పాల్గొన్నారు

# ఫార్ములా ఈ కార్ రేస్ కేసు పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగమే

**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** పార్ములా లా–ఈ కార్ అక్రమ కేసు విచారణలో భాగంగా నాంపల్లి ఏసీబీ కోర్టుకు హాజరయ్యే ముందు,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన కొకపేట నివాసంలో పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు ఈ భేటీలో పలువురు మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి పాల్గొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కక్షసాధింపు చర్యలతో ఈ అక్రమ కేసు పెట్టిందని,హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచవ్యాప్తంగా పెంచేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ అంతర్జాతీయ రేస్‌ను నిర్వహిస్తే,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దానిపై అసత్య ఆరోపణలు చేస్తూ కేటీఆర్ పై తప్పుడు కేసులు మోపిందని బిఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తున్నాయి దీనిని రాజకీయంగా,న్యాయపరంగా ఎలా ఎదుర్కోవాలో అధిష్టానం కి తెలుసని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తెలిపారు.ఈ భేటీ అనంతరం నేతలందరితో కలిసి కేటీఆర్ నాంపల్లి కోర్టుకు బయలుదేరి వెళ్లారు.

# తెలంగాణలో ఫ్యామిటీ సర్టిఫికెట్

**జారీని ప్రారంభించిన డిప్యూటి సిఎం భట్టి**



**హైదరాబాద్, జూలై 31: (ప్రజా వినికిడి):**
)తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. రాష్ట్రంలో ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ ప్రక్రియ ప్రారంభమైందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇకపై కుటుంబ సభ్యుల సమాచారం.. వారి పూర్తి వివరాలతో కూడిన ఫ్యామిలీ ధ్రువపత్రాలను తహశీల్దార్ కార్యాలయాలు, మీ సేవా కేంద్రాల ద్వారా పొందవచ్చని తెలిపారు. కుటుంబ వివరాలను అధికారికంగా ధ్రువీకరించుకునేందుకు ఈ సర్టిఫికెట్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ కుటుంబ సమాచారానికి సంబంధించి అవసరమైన సందర్భాల్లో ఈ ధ్రువపత్రాన్ని వినియోగించుకోవచ్చని చెప్పారు. ఫ్యామిలీ సర్టిఫికెట్ అన్ని చోట్ల చెల్లుబాటు అవుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు, వివిధ అధికారిక అవసరాలు, కుటుంబ వివరాలను సమర్పించాల్సిన సందర్భాల్లో ఈ ధ్రువపత్రం కీలకంగా మారనుందని తెలిపారు. ఇప్పటివరకు కుటుంబ వివరాల ధ్రువీకరణ కోసం ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించడంతో పాటు, ప్రజలకు సులభంగా సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రక్రియను ప్రారంభించినట్లు వెల్లడించారు. తహశీల్దార్ కార్యాలయాలు, మీ సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న ఈ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

## ఐడిపిఎల్ ఎంటిఏఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ లో
# టిగ్ వెల్డర్స్ కార్మికుల ధర్నా..

### సరైన వేతనంగుర్తింపు లేదని కార్మికుల ఆవేదన..

**యాజమాన్యాలు టిగ్ వెల్డర్స్ పై చిన్న చూపు తగదు...**
**న్యాయం చేయాలని డిమాండ్..**






**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఐడిపిఎల్ పరిధిలోని ఎంటిఏ ఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ 100% ఈ ఓయూలో పనిచేస్తున్న సుమారు 200 మంది టిగ్ వెల్డర్లను కంపెనీ యాజమాన్యం అకారణంగా తొలగించారని నిరసిస్తూ కంపెనీ ఎదుట ధర్నా చేపట్టారు.ధర్నా లో భాగంగా కంపెనీ కార్మికులు మాట్లాడుతూ, మేము 10 సంవత్సరాల నుండి పనిచేస్తున్న మాకు సరైన గుర్తింపు వేతనం చెల్లించడం లేదని...ఎన్నో ఏళ్లుగా నిజాయితీగా విధులు నిర్వహిస్తున్న చెల్లించే జీతాలలో సరైన పెంపుదల మరియు ఓవర్ టైం (ఓటి) చేయించుకున్నప్పటికీ జీతాలలో వ్యత్యాసం జరుగుతుందని అన్నారు.చెల్లించే జీతాలలో జాప్యం ఉందని తెలిసిన నిర్లక్ష్యంగా వ్యవహరించడం. యాజమాన్యాలు పట్టించుకోకపోవడం ఇది పూర్తిగా ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలేనని అసంతృప్తి వ్యక్తం చేశారు.రోజుకు 8 గంటల నుండి 16 గంటల వరకు ప్రతిరోజు పనిచేస్తున్న సరైన వేతనం చెల్లించడం లేదని యాజమాన్యాలు కార్మికులను చిన్న చూపు చూడడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అందుతున్న చాలీ చాలని జీతాలతో కుటుంబం అవసరాలు తీర్చుకోవడం ఎంతో కష్టంగా మారిందని అన్నారు.ప్రతి ఒక్క కార్మికుడి పట్ల యాజమాన్యాలు అమర్యాదగా ప్రవర్తిస్తున్నారని కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల యొక్క ఉద్యోగ భద్రత పట్ల ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని పలుమార్లు యాజమాన్యాలకు విన్నవించుకున్న చర్యలు మాత్రం శూన్యం.. ఇకనైనా యాజమాన్యాలు కార్మికుల పట్ల చిన్నచూపు వైఖరిని మానుకొని సరైన వేతనం గుర్తింపు ఇవ్వాలని కార్మికుల పక్షాన డిమాండ్ చేశారు.

## హైడ్రా ,శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్ కంపెనీ కేసు

### రంగనాథ్‌ను తొలగించాంటూ వెలువడ్డ ఉత్తర్వులు



**హైదరాబాద్,జూలై31((ప్రజా వినికిడి):** హైడ్రా ,శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్ కంపెనీ కేసులో తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు వెలువడ్డాయి. లోతుకుంట భూముల వ్యవహారంలో ఇటీవల ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తప్పించాలని సీఎస్‌ను హైకోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దానికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడ్డాయి. హైడ్రా కమిషనర్ కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారన్నది సుస్పష్టమని హైకోర్టు అందులో పేర్కొంది. వివాదాస్పద ఆస్తిలోకి యంత్రాలు, సిబ్బందితో వెళ్లడం చట్టవిరుద్ధమని తెలిపింది. రంగనాథ్‌ను వీలైనంత త్వరగా బదిలీ చేయాలని.. ఆయన స్థానంలో మరొకరిని నియమించాలని సీఎస్‌కు సూచించింది. టాటా మోహన్‌రావు కేసులో సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఈ సందర్భంగా ఉదహరించింది. చట్టపాలన మాత్రమే కొనసాగాలని.. వ్యక్తుల ఆధిపత్యం పెరిగితే ప్రజాస్వామ్యానికి మరణ శాసనం అవుతుందని పేర్కొంది.

## ఇంటిలిజెన్స్ బ్యూరో ఆఫీసర్ హత్య కేసు

### ఆప్ మాజీనేత తాహిర్ హుస్సేన్‌కు జీవితఖైదు

**న్యూఢిల్లీ,(ప్రజా వినికిడి):** ఇంటెలిజెన్స్ బ్యూరో ఆఫీసర్ అంకిత్ శర్మ హత్య కేసులో ఆప్ మాజీ నేత తాహిర్ హుస్సేన్‌కు ఢిల్లీ కోర్టు యావజ్జీవ కారాగార శిక్షను విధించింది. 2020 నాటి ఢిల్లీ అల్లర్లలో అంకిత్ శర్మ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసు అత్యంత అరుదైనదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. అత్యంత క్రూరంగా ఈ హత్య జరిగిందని వ్యాఖ్యానించింది. హత్య తరువాత కూడా మృతుడిపై ద్వేషం తగ్గలేదని నేరం తీరు చూస్తుంటే అనిపిస్తోందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. మృతదేహాన్ని ఈడ్చుకుంట తీసుకెళ్లి నాలాలో పడేశారని కోర్టు పేర్కొంది. అయితే, మూకదాడిలో భాగంగా ఈ హత్య జరగడం, ఘటన సమయంలో ప్రచారంలో ఉన్న తప్పుడు సమాచారం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ శిక్ష ఖరారు చేసినట్టు కోర్టు పేర్కొంది. నాటి అల్లర్లల్లో కొందరు అంకిత్ శర్మపై కత్తులు, రాడ్లు, రాళ్లతో దాడి చేసి హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని నాలాలో పడేశారు. మరుసటి రోజు ఉదయం మృతదేహం లభించింది. శరీరంపై 54 కత్తి పోట్లు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఈ దాడిలో తాహిర్ కూడా ఉన్నట్టు దర్యాప్తులో తేలింది. కోర్టు తీర్పుపై తాహిర్ లాయర్ స్పందిస్తూ హైకోర్టులో అప్పీలు చేసుకుంటామని అన్నారు. తనకు న్యాయం కొంత ఆలస్యంగానైనా దక్కుతుందన్న నమ్మకం ఉందని తాహిర్ తెలిపాడు. ఢిల్లీ న్యాయశాఖ మంత్రి కపిల్ మిశ్రా కూడా ఈ తీర్పుపై స్పందిస్తూ తాహిర్‌కు యావజ్జీవం ఖరారు కావడంతో న్యాయం దక్కే దిశగా తొలి అడుగు పడిందని అన్నారు. అంకిత్ హత్య జరిగిన తీరు చూస్తే నిందితులకే మరణ శిక్షే తగినదని అభిప్రాయపడ్డారు. తాహిర్‌కు హైకోర్టులో మరణ శిక్ష పడుతుందని ఆశిస్తున్నట్టు తెలిపారు.

## బీజేవైఎం రాష్ట్ర పిలుపుమేరకు
# ఫీజుల బకాయి..బిజెపి లడాయి..కార్యక్రమం..

### శంషాబాద్ బీజేవైఎం ఆధ్వర్యంలో కళాశాలలో సంతకాల సేకరణ..





**శంషాబాద్,(ప్రజా వినికిడి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పట్టణంలోని పలు కాలేజీలో ఫీజు బకాయి బిజెపి లాడాయి కార్యక్రమం రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షుడు గుండె గణేష్ పిలుపు మేరకు వివిధ కాలేజీలలో వందలాదిమంది విద్యార్థులతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుల్ల. వీరేందర్ గౌడ్,మేడ్చల్ జిల్లా బిజెపి ఇన్చార్జ్ సేవెల్ల మహేందర్
బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో 6,7 సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్‌లు పెండింగ్లో ఉన్న కారణంగా రాష్ట్రంలో లక్షలాదిమంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్‌ల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఫీజులు,స్కాలర్‌షిప్‌లు సకాలంలో విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి,ఎస్సీ,ఎస్టీ,బీసీ, ఈబీసీ,మైనారిటీ విద్యార్థులు తీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నారు.అనేక కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేయడం,పరీక్షలు మరియు అడ్మిషన్లలో విద్యార్థులు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు వారుమండిపడ్డారు.విద్యార్థుల పక్షాన బిజెపి డిమాండ్స్ సేవెళ్ల మహేందర్
రాష్ట్రంలోని వివిధ కళాశాలలో విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేయకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.ప్రతి విద్యా సంవత్సరంలో నిర్దిష్ట కాలపట్టిక ప్రకారం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేసే శాశ్వత విధానాన్ని అమలు చేయాలి.రాష్ట్రంలోని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాయిలను అత్యవసరంగా విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ కార్యక్రమం ద్వారా బిజెపి డిమాండ్ చేస్తుంది లేనియెడల రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అండగా ఉద్యమ కార్యాచరణను చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి నాయకులు, యువమోర్చా నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా మహానగరానికి ఎర్ర మట్టి తరలిస్తున్నా
# పట్టించుకోని రెవెన్యూ అధికారులు..


**శంషాబాద్,ఫరుక్ నగర్ మండలాలలోని చౌదర్ గూడ,జూకల్,మల్కారం, ఎలికట్ట కొండన్నగూడ తదితర గ్రామాల నుంచి అక్రమ ఎర్ర మట్టి తరలింపు.**

**సహజ సిద్ధమైన ప్రకృతి వనరులను కాపాడాలని కలెక్టర్ కు ఫిర్యాదు..**
**వెంటనే అక్రమ మట్టి తరలింపు పై చర్యలు చేపట్టాలి: టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు..**





**శంషాబాద్,జూలై 31,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల కేంద్రంలోని చౌదర్ గూడ,జూకల్, మల్కారం,షాద్ నగర్ నియోజకవర్గంలోని ఎలికట్ట, కమధనం, కొండన్నగూడ,తదితర గ్రామాల నుండి అక్రమ ఎర్ర మట్టి తరలిస్తున్న రెవెన్యూ సిబ్బంది అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆందోళన చేస్తున్నారు.ప్రభుత్వ వనరులను గండి కొడుతున్న ఎర్ర మట్టి మాఫియా ఈ తతంగం గత రెండు సంవత్సరాల నుంచి నడుస్తున్న రెవెన్యూ అధికారులకు తెలిసిన మాకేం పోయిందిలే అన్నట్లుగా ఉంది ఈ రెవెన్యూ అధికారుల వ్యవహారం వివిధ దినపత్రికలలో రాగానే ఏదో హడావిడి చేసినట్టు చేసి వెళ్ళిపోతున్నారుకానీ ఎర్ర మట్టి మాఫియా పై ఏమైనా చర్యలు తీసుకున్నారా? ఎర్రమట్టి మాఫియాతో రెవెన్యూ అధికారులు చేతులు కలపకపోతే మీరు చర్యలు ఎందుకు తీసుకోలేదు? దిన పత్రికలలో రాగానే రెండు మూడు రోజులు హడావిడి? మళ్లీ ఎర్రమట్టి మాఫియా రెచ్చిపోతున్నారు.ఎర్రమట్టి మాఫియా పై ఉక్కు పాదం మోపాలని ఈ సందర్భంగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు,షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.


శ్రీయుత గౌరవనీయులైన శ్రీ సి. నారాయణరెడ్డి గారు,
కలెక్టర్, రంగారెడ్డి జిల్లా గారికి.

నమస్కారములు,

నేడు ఈనాడు దినపత్రికలో "ఎర్ర మట్టి బండెనక బండి కట్టి" అనే శీర్షికన, వార్తను చదవడం జరిగింది.

శంషాబాద్ పరిసర ప్రాంతాలలో అసైన్డ్ ప్రభుత్వ భూముల్లో యధేచ్ఛగా తవ్వకాలు జరుగుతున్నట్లు వార్తలు వెలువడ్డాయి. శంషాబాద్, షాబాద్, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం మండలాలలో పరిశ్రమలు వరుసగా ఏర్పాటు అవుతుండటంతో వాటి పునాదులు తీశాక నాణ్యమైన మట్టితో నింపాలని ఇంజనీర్ల సూచన మేరకు సర్కారు భూములలో పంటలు వేయని సాకుతో అక్రమంగా ప్రొక్లైన్‌లతో లారీకి రూ.5 వేల చొప్పున తీసుకుంటున్నారు. ఈ అక్రమాలు కేవలం రాత్రి వేళలో జరుపుతున్నారు.

చౌదరిగూడ, మల్కారం, రామంజాపూర్, పాలమాకుల జుక్కల్, మధనపల్లి గ్రామాలతోపాటు షాద్‌నగర్ నియోజకవర్గం ఎలికట్ట, కమ్మదనం, కొండన్నసాగులో సాగుతున్నది.

మన పూర్వీకులు "హరి వంశంము" పురాణాల ప్రకారం.

యావత్ స్థాస్యస్తి గిరిః
పరితచ్ఛమహీతవే।
తావద్ రామాయణ కథా
లోకేషు ప్రచరిష్యతి ॥

Phone : 040 - 30 69 99 99

TELUGU DESAM PARTY
TELANGANA STATE
NTR Bhavan, Road No. 2,
Banjara Hills, Hyderabad-500034.

తెలుగుదేశం పార్టీ
తెలంగాణ రాష్ట్రం
ఎన్.టి.ఆర్. భవన్, రోడ్ నెం.2,
బంజారా హిల్స్, హైదరాబాద్-500034.

కొండలు, నదులు ఉన్నంతకాలం లోకం రామకథ ప్రచారం కొనసాగునని అన్నారు. అందువలన కొండలు, గుట్టలు, భూమిని, భూమిలో గల సారాన్ని కాపాడడం అందరి ధర్మం. స్వార్థం కొరకు డబ్బుల కొరకు భూమి తల్లి మీద వ్యాపారం చేస్తున్నారు.

కావున మీరు దయచేసి, విచారణ జరిపించి, భూముల స్వరూపాన్ని కాపాడి రాబోయే తరాల కొరకు, సహజ వనరులను కాపాడాలని కోరుచున్నాము.

(బక్కని నర్సింహులు)
పొలిట్‌బ్యూరో సభ్యులు,
మాజీ శాసనసభ్యులు షాద్‌నగర్,
తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్రం.

శంషాబాద్ మండలం చౌదర్ గూడ గ్రామ రెవిన్యూ లో సర్వే నంబర్ 220,221 లో సుమారుగా అసైన్డ్ ల్యాండ్ 150 ఎకరాలు పొలం ఉన్నది అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం పేదలకు ప్రభుత్వ భూమిని అసైన్డ్ చేసింది భూమి పొందిన రైతులు కొన్ని సంవత్సరాలు వ్యవసాయం చేశారు.ఈ భూములు ఎర్రమట్టితో నిండి ఉన్నాయి మార్కెట్లో ఎర్ర మట్టికి విపరీతమైన డిమాండ్ ఉంది.ఎర్రమట్టిపై కన్నేసిన మట్టి మాఫియా అసైన్డ్ రైతులకు నాయాననో భయాననో కాసులు చూపించి వారిని లోబరుచుకొని ఎర్ర మట్టినీ జెసిబి లతో టిప్పర్ లారీలలో పెద్ద ఎత్తున ఎర్రమట్టి తవ్వకాలను ప్రారంభించి రాత్రి వేళల్లో రవాణా చేస్తున్నారు.ఈ తతంగం గత రెండు సంవత్సరాల నుండి ఎర్ర మట్టి జరుగుతున్న అటువైపు వెళ్లి పరిశీలన చేయని రెవెన్యూ శాఖ అధికారులు.

**ఎర్ర మట్టి తరలింపు వ్యవహారంపై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బక్కని..**

ఇంతకుముందు దినపత్రికలలో చౌదర్ గూడ ఎర్రమట్టి మాఫియా పేరుతో కథనాలు ప్రచురితమయ్యాయి.ఆ కథనాలను చూసి రెవిన్యూ అధికారులు హడావిడి చేశారు.కానీ మీరు ఏమైనా చర్యలు తీసుకున్నారా? కొన్ని రోజుల తర్వాత తిరిగి మళ్లీ ఎర్రమట్టి మాఫియా తవ్వకాలనుప్రారంభించారు.దినపత్రికలలో వస్తేనే రెవిన్యూ అధికారులు హడావిడి చేసి వెళ్ళిపోతున్నారు వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.ఎర్ర మట్టి మాఫియా తో రెవెన్యూ అధికారుల కు ఏమైనా వాటా ఉందా శంషాబాద్ మండలంలోని చౌదర్ గూడ,జూకల్ మల్కారం,ఫరూక్ నగర్ మండలంలోని ఎలికట్ట కొండన్నగూడ తదితర తదితర గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు? రెండు సంవత్సరాల నుండి ఎర్ర మట్టిని తరలిస్తున్న మీకు తెలియదా? నెలవారి మామూళ్లకు ఆశపడి కక్కుర్తి పడ్డారా? రైతులను మాయమాటలు చెప్పి నయానను భయాననో కాసులు చూపించి కోట్లాది రూపాయలు వెనకేసుకున్న ఎర్రమట్టి మాఫీయా పై ఉక్కు పాదం మోపాలే కఠినాది కఠిన చర్యలు తీసుకోవాలి,ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చట్టరీత్యాచర్యలుతీసుకోవాలి,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశానని తెలిపారు


ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
www.prajavinikidi.com
20 Feb 2025 - Page 3

చౌదర్ గూడ నుండి జూకల్ గ్రామానికి
అక్రమ ఎర్ర మట్టి తరలింపు..

అక్రమంగా ఎర్ర మట్టి తరలిస్తున్న పట్టించుకోని రెవెన్యూ సిబ్బంది అధికారులు..
వెంటనే అక్రమ మట్టి మాఫియా పై చర్యలు చేపట్టాలి..
భారీగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న మట్టి మాఫియా..

ప్రజావినికిడి,(శంషాబాద్):ఫిబ్రవరి 19, శంషాబాద్ మండల కేంద్రం చౌదర్ గూడ నుండి జూకల్ గ్రామానికి అక్రమ ఎర్ర మట్టి తరలిస్తున్న రెవెన్యూ సిబ్బంది అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆందోళన చేస్తున్నారు.మాఫియా ప్రభుత్వ వనరులను గండి కొడుతున్న ఎర్ర మట్టి మాఫియా ఈ తతంగం గత రెండు సంవత్సరాల నుంచి నడుస్తున్న రెవెన్యూ అధికారులకు తెలిసిన మాకేం పోయిందిలే అన్నట్లుగా ఉన్నది ఈ రెవెన్యూ అధికారుల వ్యవహారం దిన పత్రికలలో రాగానే ఏదో హడావిడి చేసినట్టు చేసి వెళ్ళిపోతున్నారు. కానీ ఎర్ర మట్టి మాఫియా పై ఏమైనా చర్యలు తీసుకున్నారా? ఎర్రమట్టి మాఫియాతో రెవెన్యూ అధికారులు చేతులు కలపకపోతే మీరు చర్యలు ఎందుకు తీసుకోలేదు? దిన పత్రికలలో రాగానే రెండు మూడు రోజులు హడావిడి?మళ్లీ ఎర్రమట్టి మాఫియా రెచ్చిపోతున్నారు ఎర్రమట్టి మాఫియా పై ఉక్కు పాదం మోపాలి చౌదర్ గూడ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. శంషాబాద్ మండలం చౌదర్ గూడ గ్రామ రెవిన్యూ లో సర్వే నంబర్ 220,221 లో సుమారుగా అసైన్డ్ ల్యాండ్ 150 ఎకరాలు పొలం ఉన్నది అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం పేదలకు ప్రభుత్వ భూమిని అసైన్డ్ చేసింది భూమి పొందిన రైతులు కొన్ని సంవత్సరాలు వ్యవసాయం చేశారు. ఈ భూములు ఎర్రమట్టితో నిండి ఉన్నాయి మార్కెట్లో ఎర్ర మట్టికి విపరీతమైన డిమాండ్ ఉంది.ఎర్రమట్టిపై కన్నేసిన శంషాబాద్ మండలం జూకల్ గ్రామ నివాసి అసైన్డ్ రైతులకు నాయాననో కో భయాననో కో కాసులు చూపించి వారిని లోబరుచుకొని ఎర్ర మట్టిపై కన్నేసిన జూకల్ గ్రామ నివాసి జెసిబి లతో టిప్పర్లతో పెద్ద ఎత్తున ఎర్రమట్టి తవ్వకాలను ప్రారంభించారు.ఈ తతంగం గత రెండు సంవత్సరాల నుండి ఎర్ర మట్టి తవ్వకాలను తొవ్వారు. ఇంతకుముందు దినపత్రికలలో చౌదర్ గూడ ఎర్రమట్టి మాఫియా పేరుతో కథనాలు ప్రచురితమయ్యాయి. ఆ కథనాలను చూసి రెవిన్యూ అధికారులు హడావిడి చేశారు.కానీ మీరు ఏమైనా చర్యలు తీసుకున్నారా? కొన్ని రోజుల తర్వాత తిరిగి మళ్లీ ఎర్రమట్టి మాఫియా తవ్వకాలను ప్రారంభించారు. దినపత్రికలలో వస్తేనే రెవిన్యూ అధికారులు హడావిడి చేసి వెళ్ళిపోతున్నారు వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.ఎర్ర మట్టి మాఫియా తో రెవెన్యూ అధికారుల కు ఏమైనా వాటా ఉందా చౌదర్ గూడ గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. రెండు సంవత్సరాల నుండి ఎర్ర మట్టిని తరలిస్తున్న జూకల్ గ్రామ నివాసి మీకు తెలియదా? నెలవారి మామూళ్లకు ఆశపడి కక్కుర్తి పడ్డారా? రైతులను మాయమాటలు చెప్పి నయానను భయాననో కాసులు చూపించి కోట్లాది రూపాయలు పడగలెత్తిన ఎర్రమట్టి మాఫియా పై ఉక్కు పాదం మోపాలే కఠినాది కఠిన చర్యలు తీసుకోవాలి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న జూకల్ గ్రామ నివాసి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి చౌదర్ గూడ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పార్లమెంట్‌ను సాగనివ్వని ...లాఠీఛార్జ్, పెల్లెట్ గన్స్ !

**జూలై 31(ప్రజా వినికిడి):** పార్లమెంట్ సజావుగా సాగడం లేదు. వారం దాటినా కార్యక్రమాలు చేపట్టలేక పోయారు. కేవలం పేపర్ లీక్ బిల్లు మాత్రం ఆమోదం పొందింది. ఇక అనేకానేక సమస్యలు ఉన్నా వాటిపై చర్చ సాగుతుందన్న నమ్మకం లేదు. ఎందుకంటే గతంలోనూ ఇలాగే సాగింది. గత పార్లమెంట్ రికార్డును పరిశీలిస్తే ఇదే కనిపిస్తుంది.



విపక్షాలు కేవలం ఆందోళనలతో పార్లమెంట్‌ను స్తంభింప చేస్తున్నారు. పార్లమెంట్‌లో లాఠీఛార్జ్÷-పై చర్చకు పట్టుబట్టడం ద్వారా తమ మొండి వైఖరిని కనబరుస్తున్నారు. పార్లమెంట్ బయటా ప్లకార్డులతో ప్రదర్శనలు చేస్తున్నారు. విద్యార్థులపై లాఠీఛార్జ్, పెల్లెట్ గన్స్ వాడడంపై నిలదీస్తున్నారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తుండడంతో సభ సాగడం లేదు. ఇలా ఉభయసభలు రోజూ వాయిదా పడుతూనే ఉన్నాయి. జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళనలపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే బలప్రయోగానికి దిగడంపై ప్రతిపక్ష పార్టీలు హక్కుల సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. అయితే జంతర్ మంతర్ ఘటనలో పలుఉవరు పోలీసులు కూడా తీవ్రంగా గాయపడ్డారు. కొందరి తలలు పగిలాయి. ఎందరో రక్తమోడారు. దీనిపై ఎవ్వరూ మాట్లాడడం లేదని ఆయా కుటుంబాలు వాపోతున్నాయి. ఇదంతా ఒక ఎత్తయితే పోలీసులు రెండురకాల ఒత్తిళ్లను ఎదుర్కొంటుంటారు. ఆందోళనలను అణచివేయడంతో పాటు, తమతను తాము కాపాడుకుంటూ, పై అధికారులను కాపాడాలి. ఈ సందర్భంగా వారు విధిలేని సమయంలో లాఠీఛార్జ్‌కు పాల్పడాల్సి వస్తుంది. ఇకపోతే అనేక సందర్భాల్లో అతిగా కూడా వ్యవహరించిన సంఘటనలు ఉన్నాయి. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత ప్రకారం ఎలాంటి గుంపునైనా చెదరగొట్టడానికి నోటీసులు ఇచ్చిన తర్వాతే బలప్రయోగం చేయాలి. మానవ హక్కుల కమిషన్ నిబంధనల ప్రకారం కౌన్సెలింగ్, హెచ్చరికల తర్వాతే అత్యల్ప బలాన్ని ఉపయోగించాలి. రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులను క్షేత్రస్థాయిలో పోలీసులు పూర్తిగా కాలరాస్తున్నారు. అరెస్టు సమయంలో పాటించాల్సిన చట్టబద్ధమైన ప్రక్రియలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి. అరెస్టు నిబంధనలు ఎల్లప్పుడూ పాటిస్తున్నామని కేవలం 41 శాతం మంది పోలీసులు మాత్రమే అంగీకరిస్తున్నారు. అరెస్టు చేసిన వ్యక్తులకు కారణాలు చెప్పడం, వైద్య పరీక్షలు నిర్వహించడం వంటివి సరిగ్గా జరగడం లేదు. నిందితులు తమ న్యాయవాదిని సంప్రదించే హక్కును శాశ్వతంగా రద్దు చేయాలని 20 శాతం మంది పోలీసులు వాదిస్తున్నారు. లాఠీఛార్జీలు, హింసాత్మక సంఘటనల్లో గాయపడిన పౌరుల లెక్కల విషయంలో అధికారిక గణాంకాలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయి. మానవ హక్కుల ఉల్లంఘనలు, కస్టడీ మరణాల వివరాల సేకరణలో మన డేటా వ్యవస్థ విఫల మవుతోంది. పోలీస్ వ్యవస్థలో సమూల సంస్కరణలు తేకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. పౌరుల హక్కుల రక్షణతో పాటు చట్ట పాలన సక్రమంగా సాగేలా చూడటమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష. ఒత్తిళ్లకు తలొగ్గి అక్రమ మార్గాలను ఎంచుకోవడం పోలీసు వ్యవస్థకే తీవ్ర నష్టం కలిగిస్తుంది. పోలీసులు చట్టానికి లోబడి పనిచేసేలా ఉన్నతాధికారులు, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. శిక్షణ సమయంలో మానవ హక్కుల పట్ల అవగాహన పెంచడం ద్వారానే పౌర హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుంది. కానీ స్టేటస్ ఆఫ్ పోలీసింగ్ ఇన్ ఇండియా 2025 సర్వేలో వెల్లడైన నిజాలు అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి. 17 రాష్ట్రాల్లోని 8,276 మంది పోలీసుల అభిప్రాయాలను సేకరించగా విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. పోలీసు శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఎక్కువ మంది తమ చర్యలపై ఎలాంటి విచారణ ఉండకూడదని భావిస్తున్నారు. ఈ సర్వేలో వెల్లడైన గణాంకాలు దేశంలో పోలీసుల అధికార దుర్వినియోగానికి అద్దం పడుతున్నాయి. సర్వేలో పాల్గొన్న వారిలో 70 శాతానికి పైగా పోలీసులు బాధ్యతల నిర్వహణలో బలప్రయోగం చేసినా తమపై ఎలాంటి శిక్ష పడకూడదని స్పష్టం చేస్తున్నారు. కోర్టు విచారణ లేకుండానే అనుమానితులను అరెస్టు చేసి డిటైన్ చేసే అధికారం పోలీసులకు ఉండాలని 69 శాతం మంది కోరుకుంటున్నారు. ప్రజల్లో భయం పుట్టించడానికి కఠిన పద్ధతులు ఉపయోగించడం అత్యంత అవసరమని 55 శాతం మంది పోలీసులు అభిప్రాయపడ్డారు. నిరసనకారులపై లాఠీఛార్జీలు, టియర్ గ్యాస్ ప్రయోగాలు చూస్తున్నప్పుడు ప్రతీ ఒక్కరి మనసులో మెదిలే ప్రశ్న ఇది. నేరస్థుల పట్ల కఠినంగా వ్యవహరించడానికి సమాజం నుంచి వస్తున్న ఒత్తిడే కారణమని పోలీసులు చెబుతున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో అమాయకులు సైతం పోలీసుల ఆగడాలకు బలవుతున్నారు. నిందితులపై తీవ్రంగా విరుచుకుపడటానికి ప్రజల ఒత్తిడే ప్రధాన కారణమని మూడింట రెండు వంతుల మంది పోలీసులు చెబుతున్నారు. . నేరాల నియంత్రణకు అసాంఘిక శక్తుల ముందస్తు అరెస్టులు చాలా ఉపయోగపడతాయని 48 శాతం మంది స్పష్టం చేశారు. నిర్బంధాల కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలని 43 శాతం మంది కోరుతున్నారు. 2024 రైతు ఆందోళనలు, మణిపూర్ నిరసనల్లో పదుల సంఖ్యలో విద్యార్థులు గాయపడినా ఎన్‌సిఆర్‌బి రికార్డుల్లో కేవలం ఇద్దరేనని చూపించారు. ఈ క్రమంలో ఆందోళనల సమయంలో పోలీసుల తీరును విమర్శించే వారు, వాటిని ఎలా కంట్రోల్ చేయాలో చెప్పాల్సి ఉంది. పోలీసులకు సరైన దిశానిర్దేశం చేయాలి.

# అమెరికా మార్కెట్ చరిత్రలో మైక్రోసాఫ్ట్ రికార్డు

## 450 బిలియన్ డాలర్లు పెరిగిన మార్కెట్ విలువ

**న్యూయార్క్,జూలై 31 (ప్రజా వినికిడి):** అమెరికా మార్కెట్ చరిత్రలోనే మునుపెన్నడూ లేని ఒక అద్భుతమైన రికార్డు నమోదైంది. టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఏకంగా ఒక్క రోజులోనే తన మార్కెట్ విలువకు దాదాపు 450 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.39 లక్షల కోట్లు పెంచుకుని సరికొత్త చరిత్ర సృష్టించింది.వాల్ స్ట్రీట్ ట్రేడింగ్ చరిత్రలో ఏ ఒక్క నమోదిత కంపెనీ కూడా ఒక్క రోజు ఈ స్థాయిలో మార్కెట్ విలువను పెంచుకోలేదు. ఈ సంచలన ర్యాలీతో మైక్రోసాఫ్ట్.. ప్రముఖ ఏఐ చిప్‌మేకర్ 'ఎన్విడియా' ను వెనక్కి నెట్టి ప్రపంచంలోనే అత్యంత విలువైన పబ్లిక్ లిస్టెడ్ కంపెనీగా మళ్లీ తన స్థానాన్ని కైవసం చేసుకుంది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల వెల్లడి తర్వాత మైక్రోసాఫ్ట్ షేర్లు ఒక్కసారిగా 9 శాతం పెరిగాయి. ఫలితంగా ఒక్క రోజులోనే పొందిన ఈ అదనపు మార్కెట్ విలువ, దక్షిణాఫ్రికా, వియత్నాం, టర్కీ వంటి దేశాల మొత్తం స్టాక్ మార్కెట్ విలువల కంటే చాలా పెద్దది కావడం విశేషం.



ఈ చరిత్రాత్మక ర్యాలీ వెనుక ఉన్న ప్రధాన కారణం మైక్రోసాఫ్ట్‌కు చెందిన 'అజూర్' క్లౌడ్ బిజినెస్. విశ్లేషకులు ఊహించిన దానికంటే అజూర్ క్లౌడ్ ఆదాయం మెరుగైన వృద్ధిని కనబరిచింది. గత కొద్ది కాలంగా మైక్రోసాఫ్ట్ ఏఐ మౌలిక వసతులు, డేటా సెంటర్లు, చిప్‌లపై బిలియన్ల కొద్దీ డాలర్లను గుమ్మరిస్తోంది. ఈ భారీ పెట్టుబడులు నిజంగానే లాభాలను తెచ్చిపెడతాయా అనే సందేహాలకు ఈ ఆర్థిక ఫలితాలు స్పష్టమైన సానుకూల సమాధానాన్ని ఇచ్చాయి. రాబోయే త్రైమాసికంలో కూడా ఏఐ-ఆధారిత క్లౌడ్ సేవల డిమాండ్ బలంగా ఉంటుందని కంపెనీ వేసిన అంచనాలు నిజమయ్యాయి. గత కొన్ని నెలలుగా.. టెక్ కంపెనీలు ఏఐ కోసం చేస్తున్న ఖర్చులను తగ్గించుకుంటాయేమోనని ఇన్వెస్టర్లలో ఆందోళన నెలకొంది. అయితే మైక్రోసాఫ్ట్ సాధించిన ఈ విజయం ఆ అనుమానాలను పటాపంచలు చేసింది. కార్పొరేట్ ప్రపంచం ఏఐ సేవలకు భారీగా ఆర్డర్లు ఇస్తోందని, ఆ డిమాండ్‌ను అందుకోగల క్లౌడ్ సంస్థలకు ఇది బంగారు అవకాశమని నిరూపితమైంది. మైక్రోసాఫ్ట్ సాధించిన ఈ రికార్డు వృద్ధి.. ఎన్విడియా, అమెజాన్, ఆల్ఫాబెట్ (గూగుల్) వంటి ఇతర ఏఐ ఆధారిత దిగ్గజాలపై కూడా మార్కెట్ విశ్వాసాన్ని రెట్టింపు చేసింది.

# విదేశీ విద్యార్థులపై ఫీజుల పిడుగు

## లక్ష డాలర్ల ఫీజుపై ట్రంప్ కసరత్తు

**న్యూయార్క్,జూలై 31 (గుడివాడ మెయిల్):** అంతర్జాతీయ విద్యార్థుల నుంచి ట్రంప్ సర్కారు లక్ష డాలర్ల ఫీజు వసూల్ చేసే ప్రణాళిక వేసింది. అమెరికా వర్సిటీల్లో విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత అక్కడే పని చేయాలను కుంటున్న స్టూడెంట్స్ నుంచి లక్ష డాలర్లు వసూల్ చేసే ఆలోచనలో ట్రంప్ సర్కారు ఉన్నట్లు తెలుస్తోంది. వాల్ స్ట్రీట్ జర్నల్ దీనిపై కథనాన్ని రాసింది. హెచ్1-బీ వీసాదారుల నుంచి లక్ష డాలర్ల ఫీజు వసూల్ చేయాలన్న ప్రతిపాదనను అమెరికా కోర్టు కొట్టివేయడంతో.. ట్రంప్ సర్కారు కొత్త మార్గాన్ని అన్వేషిస్తున్నది. విద్యార్థులకు ఇచ్చే ఎఫ్-1 వీసాలకు ఎక్స్‌టెన్షన్‌గా భావించే ఆప్టికల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ వీసాలపై అధిక ఫీజును వసూల్ చేయాలని ఆ దేశ హోంశాఖ భావిస్తున్నట్లు ద వాల్ స్ట్రీట్ జర్నల్ తన కథనంలో వెల్లడించింది. ఓపీటీ ప్రోగ్రామ్ ప్రకారం విదేశీ విద్యార్థులు తాము విద్యను పూర్తి చేసుకున్న ప్రాంతంలో సుమారు మూడేళ్ల వరకు పనిచేసే అవకాశం ఉంటుంది. 2024 నాటి రికార్డుల ప్రకారం సుమారు 4 లక్షల 19వేల విదేశీ విద్యార్థులు ఓపీటీ స్కీమ్ కింద అమెరికాలో పనిచేస్తున్నట్లు తెలిసింది. హెచ్1-బీ వీసాదారులపై లక్ష డాలర్ల ఫీజును వసూల్ చేయడాన్ని అమెరికాలోని టెకీ కంపెనీలు వ్యతిరేకించాయి. అమెరికా వర్సిటీల్లో చదివే విద్యార్థులకు ఆ కంపెనీలే ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంటాయి.

# నేటినుంచి తల్లిపాల వారోత్సవాలు

## తల్లిపాల శ్రేష్ఠతపై అవగాహన

**కర్నూలు,జూలై 31 (ప్రజా వినికిడి):** శిశువుల ఆరోగ్యవంతమైన ఎదుగుదల, సంపూర్ణ పోషణకు తల్లిపాలే అత్యుత్తమ ఆహారమనే సందేశాన్ని ప్రతి కుటుంబానికి చేరవేసే లక్ష్యంతో ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను కర్నూలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను వేదికగా చేసుకుని గర్భిణులు, బాలింతలు, కుటుంబ సభ్యుల్లో తల్లిపాల ప్రాధాన్యతపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించనున్నట్లు జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ,సాధికారత అధికారి ప్రగడ విజయ తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి ప్రగడ విజయ వెల్లడించారు. ప్రసవం జరిగిన మొదటి గంటలోనే శిశువుకు తల్లిపాలు పట్టించడం, మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, అనంతరం తగిన అనుబంధ ఆహారంతో పాటు రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించడం ద్వారా శిశువులు ఆరోగ్యంగా ఎదుగుతారని ఆమె వివరించారు. వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు కౌన్సెలింగ్, గ్రామ సభలు, అవగాహన ర్యాలీలు, గృహ సందర్శనలు, ఐఈసీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తల్లిపాల ప్రాధాన్యత, శిశు పోషణ, తల్లి ఆరోగ్యం, కుటుంబ సభ్యుల సహకారం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

# ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు..

- బుషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్‌లో ఘనంగా భోగాపురం ఎయిర్‌పోర్ట్
- ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్
- బుషికొండ తీరంలో అలరించిన సాండ్ ఆర్ట్, సాంస్కృతిక వేడుకలు..
- ఆకర్షణీయంగా నిలిచిన భోగాపురం ఎయిర్పోర్ట్ నమూనాతో రూపొందించిన సైకత శిల్పాలు,
- సాంస్కృతిక ప్రదర్శనలు, సెల్ఫీ పాయింట్లుటూరిజం, కనెక్టివిటీతోనే లక్షలాది ఉద్యోగాలు..
- అభివృద్ధి బాటలో ఉత్తరాంధ్ర.. పర్యాటక శోభతో మెరిసిన బుషికొండ: మంత్రి కందుల దుర్గేష్

**విశాఖపట్నం, జూలై 31(ప్రజా వినికిడి):** భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ ముందస్తు వేడుకల్లో భాగంగా రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని బుషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్‌లో "కర్టెన్ రైజర్" కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆగస్టు 1న భారత ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చేతుల మీదుగా భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో.. పర్యాటక శాఖ చేపట్టిన ఈ కర్టెన్ రైజర్ కార్యక్రమం ఆహుతులను, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. "ఉత్తరాంధ్ర ప్రాంతంలో పర్యాటక రంగం అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించాలంటే అభివృద్ధి, రవాణా అనుసంధానత (కనెక్టివిటీ) ఎంతో అవసరం. రైలు, రోడ్డు,




ఆకాశ, జల మార్గాల ద్వారా సమర్థవంతమైన కనెక్టివిటీ ఏర్పడితే పరిశ్రమలు వస్తాయి, పర్యాటకరంగం విస్తరిస్తుంది, తద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ కల్పన జరుగుతుంది. ఈ ప్రాంతానికి అంతర్జాతీయ విమానాశ్రయం రావడం ఎంతో ఆనందదాయకం. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకు "ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు" అని నామకరణం చేశారని గుర్తుచేస్తూ, ప్రజా కలలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని" మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. విమానాశ్రయ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతన్నలకు కృతజ్ఞతలు తెలుపుతూ సైకత శిల్పంలో "థాంక్స్ ఫార్మర్స్" అని సముచితంగా పొందుపరచడం అభినందనీయం అని మంత్రి దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నమూనాను సైకత శిల్పంగా మలచడం అద్భుతంగా ఉందని కొనియాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పచ్చదనం, పరిశుభ్రత, పర్యాటకుల భద్రతకు పెద్దపీట వేస్తూ బుషికొండ బీచ్ 'బ్లూ ఫ్లాగ్' గుర్తింపు పొందడం గర్వకారణం అని పేర్కొన్నారు. బీచ్‌ను నిరంతరం శుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికుల శ్రమ వల్లే ఈ గుర్తింపు కొనసాగుతోందని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పర్యాటకులు ఎవరూ ప్లాస్టిక్ వ్యర్థాలను బీచ్‌లో పడేసి దీని ఔన్నత్యాన్ని దెబ్బతీయవద్దని, ప్లాస్టిక్ వల్ల గుర్తింపు కోల్పోతే రాష్ట్రానికే అప్రతిష్ట వస్తుందని హితవు పలికారు. బుషికొండ బీచ్ వద్ద చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారుల ప్రయోజనాలు కాపాడే పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని మంత్రి దుర్గేష్ భరోసా ఇచ్చారు.అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు – సెల్ఫీ పాయింట్లు:దాదాపు 500 మంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ట్రస్ట్ తరపున చిన్నారులు చేసిన అద్భుతమైన నృత్య కార్యక్రమాలను, గిరిజన నృత్య కళారూపాలను మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. సాంప్రదాయ కోలాటంతో తనకు స్వాగతం పలికిన మహిళామణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం "ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు.. మన ఎయిర్‌పోర్ట్ మన భవిష్యత్" పేరుతో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద, సైకత శిల్పాల వద్ద మంత్రి కందుల దుర్గేష్ ఉత్సాహంగా ఫోటోలు దిగారు. అక్కడ ఏర్పాటు చేసిన సిగ్నేచర్ వాల్‌పై తన సంతకాన్ని తెలుగులో చేశారు.అంతర్జాతీయ పర్యాటకుల రాకను పెంచేందుకు, భోగాపురం ఎయిర్‌పోర్ట్‌తో స్థానిక పర్యాటక రంగానికి ఉన్న అనుసంధానాన్ని వివరిస్తూ పర్యాటక శాఖ రూపొందించిన కార్యక్రమాలు, ఏపీ పర్యాటక విశేషాల ప్రదర్శనలు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ విజయవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించిన ఉత్తరాంధ్ర టూరిజం శాఖాధికారులను మంత్రి దుర్గేష్ అభినందించారు.ఈ వేడుకలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి, టూరిజం అండ్ ట్రావెల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విజయ మోహన్, హోటల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పవన్ కార్తీక్, డివిఎం జగదీష్, జనసేన పార్టీ నాయకులు సందీప్, శ్రీనివాస్ మరియు ఇతర పర్యాటక శాఖ అధికారులు, స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున పర్యాటకులు పాల్గొన్నారు.

# 19 యూనివర్సిటీ పాలకమండళ్లు రద్దు

## నామినేటెడ్ సభ్యులను తొలగిస్తూ ఉత్తర్వులు

**అమరావతి,జూలై 31 (ప్రజా వినికిడి):** ఏపీలోని యూనివర్సిటీల పాలనలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. 19 విశ్వవిద్యాలయాల పాలక మండళ్లను రద్దు చేస్తూ సర్కార్ నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వ హయాంలో నియమించిన నామినేటెడ్ సభ్యులను తొలగించింది. ఈ మేరకు ఆయా విశ్వవిద్యాలయాల గవర్నింగ్ బాడీల రద్దుకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. క్లాజ్-2 కింద నియమితులైన పాలక మండలి సభ్యులపై ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే పదవీ రీత్యా కొనసాగుతున్న సభ్యులకు ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేసింది. క్లాజ్-1 కింద ఉన్న ఎక్స్-ఆఫిషియో సభ్యులు యథావిధిగా కొనసాగుతారని ప్రభుత్వం పేర్కొంది. విశ్వవిద్యాలయాల పాలక మండళ్ల పునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం(ఏయూ)కు కొత్త పాలక మండలిని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాల్లో కూడా కొత్త పాలక మండళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# సైమా 2026: నామినేషన్లలో 'మిరాయ్' హవా..

## ఏకంగా 11 విభాగాల్లో పోటీ!

ప్రతిష్ఠాత్మక సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (సైమా)–2026కు సంబంధించిన నామినేషన్ల జాబితా విడుదలైంది. దక్షిణాది చలనచిత్ర పరిశ్రమలో అత్యంత గౌరవప్రదంగా భావించే ఈ అవార్డుల కోసం సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నిన్న సైమా కమిటీ ఈ నామినేషన్ల జాబితాను అధికారికంగా ప్రకటించింది. ఈసారి తెలుగు విభాగంలో తేజ సజ్జ కథానాయకుడిగా నటించిన 'మిరాయ్' చిత్రం ఏకంగా 11 విభాగాల్లో నామినేషన్లు దక్కించుకుని అగ్రస్థానంలో నిలిచింది. 2025 జనవరి నుంచి డిసెంబర్ మధ్య సెన్సార్ పూర్తి చేసుకున్న చిత్రాలను ఈ అవార్డుల కోసం పరిగణనలోకి తీసుకున్నారు.

గతేడాది విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన 'మిరాయ్' చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.140 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి సంచలనం సృష్టించింది. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో యాక్షన్ అడ్వెంచర్ చిత్రంగా తెరకెక్కిన ఈ సినిమాలో మంచు మనోజ్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించి మెప్పించారు. ఇప్పుడు సైమాలో అత్యధిక నామినేషన్లు సాధించి మరోసారి తన సత్తా చాటుకుంది.

'మిరాయ్' తర్వాతి స్థానంలో 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం 10 కేటగిరీల్లో నామినేషన్లు సాధించి గట్టి పోటీ ఇస్తోంది. 2025 సంక్రాంతికి విడుదలై కుటుంబ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న ఈ చిత్రం రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో నటించగా, అనిల్ రావిపూడి తనదైన శైలిలో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దీన్ని




రూపొందించారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్యా రాజేశ్ ఈ చిత్రంలో ముఖ్య పాత్రలు పోషించారు.

వీటితో పాటు అక్కినేని నాగచైతన్య కెరీర్‌లో మైలురాయిగా నిలిచిన 'తండేల్', మరో చిత్రం 'కోర్ట్' చెరో 9 నామినేషన్లతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. వాస్తవ సంఘటనల ఆధారంగా చందు మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన 'తండేల్' చిత్రంలో నాగచైతన్య సరసన సాయి పల్లవి నటించారు. ఈ చిత్రం నాగచైతన్య కెరీర్‌లో తొలి వంద కోట్ల సినిమాగా రికార్డు సృష్టించింది.

ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం సెప్టెంబర్ 11, 12 తేదీల్లో అట్టహాసంగా జరగనుంది. 2025 సంవత్సరంలో తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో విశేష ప్రతిభ కనబరిచిన నటీనటులు, దర్శకులు, సంగీత దర్శకులు, ఇతర సాంకేతిక నిపుణులకు ఈ పురస్కారాలు అందజేయనున్నారు. దీంతో ఏయే చిత్రాలకు, ఏయే నటీనటులకు అవార్డులు వస్తాయనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ఉత్కంఠ పెంచుతున్న 'అగధ'..

## ట్రైలర్ విడుదలకు ముహూర్తం ఖరారు




ప్రముఖ ఫిలింమేకర్ ఎం.ఎస్. రాజు దర్శకత్వంలో రూపొందుతున్న మిస్టిక్ డివైన్ థ్రిల్లర్ 'అగధ'. ఇప్పటికే విడుదలైన టీజర్, పోస్టర్లతో ప్రేక్షకులలో భారీ అంచనాలను క్రియేట్ చేసిన ఈ సినిమా నుంచి మరో కీలక అప్‌డేట్ వచ్చింది. సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను ఆగస్టు 3వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది.

ఈ సందర్భంగా ఓ కొత్త పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. దట్టమైన అడవిలో ఓ స్త్రీ సాధువు నిలబడి ఉన్న ఈ పోస్టర్, సినిమాలోని ఆధ్యాత్మిక, రహస్యభరితమైన అంశాలపై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ పోస్టర్ సినిమాపై ఉన్న ఉత్కంఠను రెట్టింపు చేసింది. టీజర్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన 'అగధ' ఇప్పుడు ట్రైలర్‌తో అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లడం ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ ఎల్ఎల్ పీ బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బలుసు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, అజయ్ కె.ఆర్. సమర్పిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఏకకాలంలో రూపొందుతున్న ఈ చిత్రం ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్ కుమార్, సిజ్జు, రోషన్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి రాకేష్ వెంకటాపురం సంగీతం అందించగా, నాని చమిడిశెట్టి సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహించారు.

# ఆద్యంతం అలరించే యాక్షన్ థ్రిల్లర్ ట్రైలర్



దుల్కర్ సల్మాన్ ప్రతిష్ఠాత్మక చిత్రం 'ఐ యామ్ గేమ్' ట్రైలర్ విడుదలైంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ ట్రైలర్ ని లాంచ్ చేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో స్పెషల్ పోస్ట్ పెట్టారు. "ఐయామ్ గేమ్ ట్రైలర్‌లోని ఆ ఫైరీ వైబ్ నాకు బాగా నచ్చింది. మొదటి నుంచి చివరి వరకు ఎంతో గ్రిప్పింగ్‌గా, ఎంగేజింగ్‌గా సాగింది. నా సోదరుడు దుల్కర్ మరో స్పెషల్ మూవీతో వస్తున్నారని నమ్మకం కలిగింది. తనకి మంచి ఫలితాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను. అతనితో పాటు మొత్తం చిత్ర బృందానికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు"అని ట్వీట్ చేశారు. ప్రేక్షకులు, అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం 2026 ఆగస్టు 20న ఓణం కానుకగా మలయాళం, తెలుగు, తమిళం, హిందీ, కన్నడ భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. దుల్కర్ సల్మాన్ వేఫేరర్ ఫిలమ్స్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ భారీ బడ్జెట్ ఫాంటసీ థ్రిల్లర్, ఆయన కెరీర్‌లోనే అత్యంత భారీ చిత్రంగా రూపొందుతోంది. ఈ చిత్రానికి నహాస్ హిదాయత్ దర్శకత్వం వహిస్తున్నారు. దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్ వేఫేరర్ ఫిలమ్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి సాజిర్ బాబా, ఇస్మాయిల్ అబూబక్కర్, బిలాల్ మొయిదు స్క్రీన్‌ప్లే అందించగా, సాజిర్ బాబా, ఆదర్శ్ సుకుమారన్, షబాస్ రషీద్ సంభాషణలు రాశారు.

# స్పోర్ట్స్ డ్రామాతో నందమూరి తేజస్విని ఎంట్రీ?:

ప్రముఖ సినీ నటుడు, టీడీపీ హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని త్వరలోనే వెండితెరకు పరిచయం కాబోతున్నారనే వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో, ఫిల్మ్‌నగర్ వర్గాల్లో హల్‌చల్ చేస్తోంది. అయితే, సాధారణ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా, ఒక ప్రయోగాత్మకమైన, యువతకు స్ఫూర్తినిచ్చే స్పోర్ట్స్ డ్రామా ద్వారా ఆమె ఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.


ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన కథా చర్చలు శరవేగంగా జరుగుతున్నాయని, అన్ని అంశాలు కుదిరితే త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే 'అన్‌స్టాపబుల్' టాక్ షోకు క్రియేటివ్ హెడ్‌గా, పలు సినిమాలకు నిర్మాణ భాగస్వామిగా వ్యవహరించిన తేజస్విని... ఇప్పుడు నేరుగా నటిగా మారనున్నారనే వార్తలతో నందమూరి అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మోక్షజ్ఞ కంటే ముందే ఆమె సందేశాత్మక చిత్రంతో వెండితెరపై మెరవబోతుండటం సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.



# మొదటి సినిమా కష్టాలు..

## ఇప్పుడు స్టార్ హీరోయిన్ రేస్‌లో రితిక!

విశ్వక్సేన్ హీరోగా వచ్చిన 'అశోక వనంలో అర్జున కళ్యాణం' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది భామ రితిక నాయక్. తొలి సినిమాలోనే తన నటనతో ఆకట్టుకున్న ఈ బ్యూటీ, ప్రమోషన్ల సమయంలో పడిన బాధను ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకుంది. కానీ అప్పుడు చూపించిన సహనమే ఇప్పుడు ఆమెకు బ్యాక్-టు-బ్యాక్ ఆఫర్లను తెచ్చిపెట్టింది. ప్రస్తుతం బాక్సాఫీస్ హిట్లు సాధిస్తూ టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ల జాబితాలో చేరిపోతోంది.




'అశోక వనంలో అర్జున కళ్యాణం' రిలీజ్‌కు ముందు రుక్సర్ ధిల్లాన్‌నే ప్రధాన హీరోయిన్‌గా చూపించారు. సర్ ప్రైజ్ కోసం రితిక పాత్రను టీమ్ వ్యూహాత్మకంగా దాచి ఉంచింది. ప్రమోషన్లలో ఎక్కడా ఆమె కనిపించలేదు. లేక లేక వచ్చిన మొదటి సినిమా ప్రమోషన్లలో తను లేకపోవడంతో చాలా బాధపడ్డానని, ఫ్రెండ్‌కు ఫోన్ చేసి ఏడ్చానని రితిక తాజాగా గుర్తుచేసుకుంది. సీన్ రివర్స్.. అదిరిపోయిన ఎలివేషన్: సినిమా థియేటర్లలోకి వచ్చాక అసలైన మ్యాజిక్ జరిగింది. సినిమాలో క్రమంగా రితిక పాత్రే హైలైట్ అవుతూ వెళ్లింది. క్లైమాక్స్ వచ్చేసరికి ఆమె క్యారెక్టర్ ఇచ్చిన ఎలివేషన్ ప్రేక్షకులను మైమరిపించింది. దీంతో అందరూ రితిక గురించే మాట్లాడటం స్టార్ట్ చేశారు. ఆ క్షణంలోనే తనను దాచి ఉంచడం తన మంచికేనని, ఓర్పుగా ఉండటం వల్ల గొప్ప ఫలితం వస్తుందని ఆమెకు అర్థమైంది.

'మిరాయ్' హిట్.. ఇప్పుడు 'కొరియన్ కనకరాజు': తొలి సినిమా తెచ్చిపెట్టిన పేరుతో రితికకు వరుసగా క్రేజీ ఆఫర్లు తలుపు తట్టాయి. యంగ్ హీరో తేజ సజ్జతో కలిసి నటించిన 'మిరాయ్' సినిమా బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. ఈ ప్రాజెక్ట్‌తో రితిక క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి మెగా హీరో వరుణ్ తేజ్ సరసన 'కొరియన్ కనకరాజు' చిత్రంలో జోడీగా నటించింది. ఆగస్టు 7న గ్రాండ్ రిలీజ్: వరుణ్ తేజ్, రితిక నాయక్ కాంబినేషన్‌లో రాబోతున్న 'కొరియన్ కనకరాజు' సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీ ఆగస్టు 7 న రిలీజ్ కానుంది.

# రజనీకాంత్ నుంచి రాశీ ఖన్నాకు ప్రత్యేక బహుమతి

తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ నుంచి అందుకున్న ప్రత్యేక బహుమతి గురించి నటి రాశీ ఖన్నా అభిమానులతో పంచుకున్నారు. ప్రస్తుతం 'ధర్మన్' సినిమా చిత్రీకరణలో రజనీకాంత్‌తో కలిసి నటిస్తున్న ఆమెకు 'లివింగ్ విత్ ది హిమాలయన్ మాస్టర్స్' అనే ఆధ్యాత్మిక పుస్తకాన్ని ఆయన బహుమతిగా ఇచ్చారు. ఈ విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో ద్వారా వెల్లడించారు.'ధర్మన్' షూటింగ్ సమయంలో ఆధ్యాత్మికతపై తమ మధ్య చర్చ జరిగిందని రాశీ తెలిపారు. ఆ సందర్భంగా ఈ పుస్తకం చదివావా అని రజనీకాంత్ అడిగారని చెప్పారు. తాను లేదని చెప్పిన రెండు రోజులకే స్వయంగా ఆ పుస్తకం తీసుకొచ్చి బహుమతిగా ఇచ్చారని వెల్లడించారు. అంతేకాదు, పుస్తకం చదివిన తర్వాత ప్రశ్నలు కూడా అడుగుతానని సరదాగా చెప్పారని గుర్తుచేసుకున్నారు.గత కొన్ని వారాలుగా ఆ పుస్తకాన్ని ఎంతో ఆసక్తిగా చదువుతున్నానని రాశీ చెప్పారు. అందులోని కొన్ని పేజీలు చదివిన ప్రతిసారీ ఆలోచనలో మునిగిపోతున్నానన్నారు. మనలో చాలామంది తమ అసలు వ్యక్తిత్వాన్ని కోల్పోయి, వేరొకరిగా మారేందుకు ప్రయత్నించడం వల్లే అంతర్గతంగా దూరమవుతున్నామనే భావన తనను బాగా ప్రభావితం చేసిందని వెల్లడించారు.అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో రూపొందుతున్న 'ధర్మన్'పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. రజనీకాంత్, రాశీ ఖన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం తమిళంలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటిగా నిలిచింది.






Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613